



కమనీయం ..
రమణీయం..
రామయ్య కళ్యాణం

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 19, ఆగష్టు 2023 16 పేజీలు



## ఎన్నికల కోసమే.. కొత్త పథకాలు

తెలంగాణకు కేసీఆర్ పీడ పోవాలి

కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే

వ్యాపారాల కోసమే బీఆర్ఎస్‌తో కమ్యూనిస్టుల పొత్తు

సీపీఐలో పుట్టిన పువ్వాడకు వేల కోట్లు ఎలా వచ్చాయి

ఈ నెల 27న ఖమ్మం జిల్లాకు అమిత్ షా రాక

మీడియా సమావేశంలో తెలంగాణ భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని తెలంగాణ భాజపా అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటేనని, రెండు పార్టీలు కలిసేది ఖాయమని వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 27న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఖమ్మం రానున్న నేపథ్యంలో కిషన్‌రెడ్డి శుక్రవారం ఖమ్మంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్వకుంట్ల కుంటుంబంపై విరుచుకుపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలన పోవాలని, తెలంగాణకు పట్టిన పీడ విరగడ కావాలని

2లో...

## మావోయిస్టు అగ్రనేత రాజిరెడ్డి.. కన్నుమూత



రాజిరెడ్డి పై కోటి రూపాయల నజరానా

నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్రనాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్ అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించే వీడియోను సోషల్ మీడియాలో పోస్టుచేయటంతో రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావోయిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామం.

భద్రాచలం, ప్రభాతవార్త :

2వ పేజీలో...



2 లో..

## ముగిసిన.. మద్యం టెండర్‌లు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:

"మద్యం" ఈ పేరు వింటేనే కిక్కెక్కుతుంది కదా... మందు తాగితే కాదండోయ్... అమ్మితే కూడా కిక్కు ఎక్కేస్తుంది... ఎందుకంటే ఆ పదానికి ఉన్న పవర్ అలాంటిది... ఒక్క మద్యం దుకాణం దక్కించుకుంటే చాలు... ఇక లైఫ్ సెట్ అయినట్లే... అంతే గాక రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల కేటాయింపునకు రిజర్వేషన్లు కేటాయించింది. దీంతో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు ఔత్సాహికులు పోటీ పడ్డారు. ఎలాగైనా సరే షాపు దక్కించుకుంటే చాలు... ఇక డబ్బులు



భారీగా తరలివచ్చిన దరఖాస్తుదారులు

పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేసిన ఎక్సైజ్‌శాఖ

88 దుకాణాలకు 5057 దరఖాస్తులు

ప్రభుత్వానికి 101 కోట్ల 14లక్షల ఆదాయం



2వ పేజీలో...

## అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:

అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర శాఖల ప్రధాన కార్యదర్శులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మీ, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, నోటరీ భూముల,

## పొంగులేటి వల్లే.. కాంగ్రెస్ నాశనం



2వ పేజీలో...

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తానొక దైవాంశసంభూతుణ్ణని ఎక్కువగా ఊహించుకుంటూ., పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్‌ని భ్రష్టుపట్టిస్తున్నారని, మాజీ శాసనసభ్యులు తాటి.వెంకటేశ్వర్లు దుమ్మెత్తిపోశారు. శుక్రవారం సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు నివాసగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో, ఆయన తన సహజశైలిలో నిప్పులు చెరిగారు. ఈ పార్టీలో చేరనంతవరకూ ఆయన "పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాల" పేరుతో ఊరేగారని, అది ఆయన

అదే బాటలో జారె

వీరి నియంత్రుత్వ పోకడలకు క్యాడర్ బుద్ధి చెబుతుంది

ఈలోగానే అధిష్ఠానం నియంత్రించాలి

మాజీ ఎంఎల్ఎ తాటి.వెంకటేశ్వర్లు

## ఎన్నికల కోసమే కొత్త పథకాలు

### (మొదటి పేజీ తరువాయి..)

యావత్ తెలంగాణ సమాజం కోరుకుటుంటోందన్నారు. రైతు రుణ మాఫీ ఎన్నికల ముందు కేసీఆర్‌కు జ్ఞాపకం వచ్చిందా అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు. డబుల్ బెడ్రూంల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో పేదలకు ఇండ్లు రావాలంటే కేసీఆర్ పాలన పోవాలన్నారు. వెన్నుపోట్లు, మోసాలు, అవినీతి అక్రమాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం అని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాకు అనేక హామీలు ఇచ్చారన్నారు. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పి ఎన్నికలకు వెళ్లాలన్నారు. మేమే పెడతామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని విమర్శించారు. మీరు పుట్టింది తెంలగాణ సమాజం కోసం కాదని, మీ కుటుంబం కోసమేనని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన రైతులకు పది పైసలు కూడా ఇవ్వలేదని తెలిపారు. ఎన్నికలు అయిన తరువాత గిరిజనులపై ఉక్కు పాదం మోపుతున్నారన్నారు. దళిత బందు బీఆర్ఎస్ బంధుగా మారిందని విమర్శించారు. ఎమ్మెల్యేలు దళిత బంధులో కమిషన్ తీసుకుంటున్నారన్నారు. గులాబీ నాయకులు మాఫియా మాదిరిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసు అధికారులను తమ కనుసన్నల్లో పని చేసేవిధంగా చేసుకున్నారని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థుల మీద ఖమ్మం జిల్లాలో దాడులు చేశారన్నారు. అక్రమాలను ప్రశ్నించే వారిని మంత్రి అజయ్‌కుమార్ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో పుట్టిన వ్యక్తి ఎలా ఇంత సంపాదించారని ప్రశ్నించారు. ప్రజలను ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని, మిమ్మల్ని ప్రజలు కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తారని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోడీకి తెలంగాణలో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. అంతకు ముందు కిషన్‌రెడ్డికి ఖమ్మంలో ఆ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వరంగల్ క్రాస్ రోడ్ నుంచి ఖమ్మంలోని ఇల్లందు క్రాస్‌రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలోని మైదానాన్ని పరిశీలించారు. ఆ తర్వాత ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు, బండారు శృతి, గెల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అనారోగ్యంతో కన్నుమూత

భద్రాచలం, ప్రభాతవార్త :

నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్రనాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్‌అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో చతీ_స్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు ఆర్పించే వీడియోను సోషల్ మీడియాలో పోస్టుచేయటంతో మావో అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావోయిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శాస్త్రుల్లపల్లె రాజిరెడ్డి ఇంటర్ పూర్తి చేసిన తరువాత 1982-83లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరాడు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా ఆయన పీపుల్స్‌వార్ నక్సల్స్‌లో చేరి భూసామ్య వ్యవస్థపైన పోరాటం చేశారు. రాజిరెడ్డి క్రమక్రమంగా పీపుల్స్‌వార్ నక్సల్స్ ఉద్యమంలో కీలకభూమిక పోషించటంతో పాటు అనేక అగ్రనాయకులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడు. పీపుల్స్‌వార్ ను మావోయిస్టులో విలీనం చేయటంలో కూడ రాజిరెడ్డి కీలక పాత్ర పోషించారు. చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల ఇంఛార్జీగా వ య్యవహరిస్తు మావోయిస్టుల ఉద య్యమాన్ని ముందుకు తీసుకెలుతున్నారు. 74 సంవత్సరాల వయసులో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తూ అనారోగ్య బారిన పడటంతో చికిత్సపొందుతూ కన్నుమూశాడు. కాగా రాజిరెడ్డిపైన దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా రాజిరెడ్డిపై ప్రభుత్వం కోటిరూపాయల రివార్డు కూడ ప్రకటించింది. రాజిరెడ్డిమావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా 2008లో కేరళలో పోలీసులు అరెస్టు చేశారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులో రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు అన ంతరం మరో కేసులో మెట్‌పల్లి కోర్టులో ఖమ్మం జిల్లా పోలీసులు మరో కేసులో పీటి వారెంట్‌పైన హాజరుపర్చారు. కాగా వివిధ కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజిరెడ్డి కరీంనగర్ జైలులో రెండున్నర సంవత ్సరాలు ఉన్నాడు 2008 జనవరిలో కరీంనగర్ రూరల్ పోలీసుస్టేషన్‌లో రాజిరెడ్డిపైన కుట్రకేసు నమోదు చేశారు.

అదేవిధంగా ఉమ్మడి అదిలాబాద్‌జిల్లా తపాలాపూర్‌లో నలుగురిని హత్యచేసిన కేసులో పోలీసులు రాజిరెడ్డిని నిందితునిగా చేర్చారు. అదేవిదంగా రాజిరెడ్డిపై ఉమ్మడి రాష్ట్రంలో పీపుల్స్‌వార్ నక్సల్స్ హత్య చేసిన తొలికేసులో రాజిరెడ్డిని నిందితునిగా చేర్చారు. తపాలాపూర్ హత్యకేసులో ఏ1 గా కొండపల్లి సీతారామయ్య, ఏ2గా రాజిరెడ్డి ఉన్నారు. వివిధకేసుల్లో జైలులో ఉన్న రాజిరెడ్డి 2013లో విడుదల కాగానే తిరిగి అజ్ఞా తంలోకి వెళ్లాడు. అనంతరం ఆంధ్రా, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రా ష్ట్రాల ఇంఛార్జీగా ఉంటూ మావోయిస్టు కార్యాకలాపాలను అమలు చేస్తున్నాడు. రాజిరెడ్డి మృతి మావోయిస్టులకు తీరనిలోటుగా చెప్పవచ్చు రాజిరెడ్డి మృతేహం వద్ద మావోయిస్టులు నివాళులు ఆర్పిస్తున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## ముగిసిన 'మద్యం'... టెండర్లు

### (మొదటి పేజీ తరువాయి..)

దండుకోవచ్చని చాలా మంది క్యూలోనిల్చొని మరీ టెండర్లు వేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 88 మద్యం దుకాణాలకు టెండర్లు నడుస్తున్నాయి. వీటిలో 44 దుకాణాలు ఎస్టీలకు కేటాయింపు జరిగింది. నాన్ ఏజెన్సీలో ఉన్న మిగిలిన 44 మద్యం దుకాణాల్లో ఏడు దుకాణాలు ఎస్సీలు, ఆరు దుకాణాలు గౌడ కులస్తులకు కేటాయింపు జరిగింది. రిజర్వేషన్ల వారీగా ఆశావహులు, ఔత్సాహికులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు మద్యం టెండర్లు వేస్తున్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 16వ తేదీ వరకు 1100లకు పైగా ధరఖాస్తులు అందగా, 17వ తేదీన ఒక్కరోజే 1400కు పైగా ధరఖాస్తులు అందాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో భారీగా ధరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు 5057 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జానయ్య తెలిపారు. గత ఏడాది 4271 దరఖాస్తులు రాగా ఈ ఏడాది ఆ సంఖ్యను అధిగమించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

**- 88 దుకాణాలకు మొత్తం 5057 దరఖాస్తులు**

మద్యం షాపుల టెండర్లు మొదలు కావడంతో పురుషులతో సమానంగా మహిళలు కూడా టెండర్లు దాఖలు చేసేందుకు బారులు తీరారు. ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభమైన టెండర్ల ప్రక్రియలో చాలా వరకు మహిళలు కూడా టెండర్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

గత ఏడాది 4271 ధరఖాస్తులు మాత్రమే రాగా ఈ ఏడాది ఏకంగా ఆ సంఖ్యను దాటేసి 5057 టెండర్లు దాఖలయ్యాయి. అంటే మద్యం దుకాణాలకు ఎంత డిమాండ్ ఉందో ఈ సంఖ్యను బట్టే అర్థమవుతుందని పలువురు చెప్పుకుంటున్నారు.

## తొలి తెలుగు విప్లవ యోధుడు సర్దార్ పాపన్నగౌడ్

*మర్రిగూడ, ఆగష్టు 18 ప్రభాతవార్త*



క్షత్రియుడే కత్తి పట్టాలనే నినాదాన్ని మార్చిన తొలి తెలుగు విప్లవ యోధుడు, తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరోర్చాలని మర్రిగూడ మండల గౌడ సంఘం ఆధ్వర్య ంలో శుక్రవారం నిర్వహించిన పాపన్న గౌడ్ 373 జయంతి ఉత్స వాల్లో అన్నారు. మర్రిగూడ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ య్యక్షులు పందుల రాములుగౌడ్, జై గౌడ్ జిల్లా నాయకులు వల్లపు కేశవులు గౌడ్, జాతీయ కార్యవర్గ సభ్యులు కుక్కడపు ముత్యాలుగౌడ్, సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ మ ండల కమిటీ అధ్య క్షుడు జమ్ముల వెంకటేష్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్, మాల మహానాడు అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, గౌడ యువజన నాయకులు అంబళ్ల రవిగౌడ్, మర్రిగూడ మండల కేంద్రం గౌడ సంఘం చైర్మన్ గునగంటి శ్రీరాములుగౌడ్, మండల నాయకులు కొంపల్లి నాగరాజుగౌడ్, గునగంటి యాదయ్యగౌడ్, వెంకట్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి వల్లే కాంగ్రెస్ నాశనం

### (మొదటి పేజీ తరువాయి..)

ఏమనుకోవాలని ప్రశ్నించారాయన. "కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనాల" నామకరణంతో పార్టీని పటిష్ఠపరచాల్సిన స్థితిలో ఇంకా ఆయన సొంత డబ్బా కొట్టుకోవాలని చూస్తే, ఇది ప్రజాస్వామ్యమా నియంతృత్వమా ? అన్ని నిగ్గదీశారు. మొదటినుంచీ ఇదే పార్టీని అంటిపెట్టుకుని శ్రమిస్తున్న సున్నం నాగమణి తదితర సీనియర్ నాయకులెవరూ వీళ్ళకి ఆనట్లేదని ఎద్దేవా చేశారు. తాను ఈ పార్టీలో చేరి ఏణ్ణార్థం అవుతున్నదని, ఇందులోకి వచ్చేనాటికి ఖమ్మం-కొత్తగూడెం జిల్లాల్లో పార్టీ పరిస్థితి ఏమిటని, "తాటి" బ్రాండుతో ఎలాంటి పార్టీని ఎక్కడికి తెచ్చి పెట్టానో అందరికీ తెలిసిందేనన్నారు. ఏదో సామెత చెప్పినట్లు "పండు పండి" ఉన్నదని, దీన్ని అందుకుని కాంగ్రెస్ మొత్తాన్నీ తానే బతికించానని బిల్డప్పులిచ్చుకోవడానికి ఈ పొంగులెటి అనే పెట్టుబడిదారుడు సూల్‌కేసులు పట్టుకుని బయలుదేరాడని తాటి.వెంకటేశ్వర్లు పరోక్షంగా చురకలంటించారు. ఈరోజున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, ఈ గ్యాంగ్ చేరి ఆరోగ్యకరమైన వాతావరణానికి నిలువునా నిప్పు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో తన ఓటమికి కూడా ఇదే బ్యాచ్ శక్తివంచన లేకుండా శ్రమించిందన్నారు. అసలామాటకొస్తే 2014లో తెలంగాణా ఏర్పడిన తరువాత వచ్చిన తొలిఎన్నికలో నాటి టిఆర్ఎస్ అబ్యర్థికి కేవలం 13వేల217 ఓట్లు, అదేవిధంగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ కి కూడా కేవలం 15వేల101 ఓట్లు మాత్రమే పోలవ్వగా, తనకు మాత్రం ఏకంగా 49వేల546 ఓట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదొక్కటే కాకుండా 2018 ఎన్నికల్లో కూడా ఇదే టిఆర్ఎస్ నుంచి తాను నిలబడితే 48వేల7 ఓట్లు దక్కాయని, అంటే తాను ఎపార్టీలో ఉన్నాకూడా తన వ్యక్తిగత ప్రతిష్ఠ ప్రాతిపదికన 40వేలకు మించి జనాదరణ ఉన్నదని గుర్తుచేయడానికే ఈ గణాంకాలు చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. పొంగులేటి బలపరచిన అబ్యర్థినని, కాంగ్రెస్ తనకే టికెట్ ఇచ్చేసిందని, అందువల్ల గ్రామకమిటీలు వేయాలంటూ జారె ఆదినారాయణ కూడా ఏకపక్షంగా ప్రచారం చేస్తున్నారని, ఇది పద్ధతి కాదని హెచ్చరించారు. వీళ్ళిలానే గ్రూపులను ప్రోత్సహిస్తే ఫలితం అనుభవిస్తారని, పదికి పది అనే నినాదం కాదని, ఖమ్మం-మెహబూబాబాద్ పార్లమెంట్‌లతో కలిపి 12కి12 అనే విధానంతో తాము ముందుకు వెళతామని, ఈ ముఠా స్వీయనియంత్రణ పాటించి పార్టీ క్రమశిక్షణకు అనుగుణంగా నడుచుకోవాలని, లేకపోతే జాతీయ నాయకత్వం ద్వారా తామే వీళ్ళకి క్రమశిక్షణ నేర్పాల్సివస్తుందని, సమన్వయంతో పనిచేసుకుపోవాలనే కనీస స్పృహ లేకపోతే ఇక్కడ నడవదని తాటి సున్నితంగా మందలించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జేష్ఠ సత్యనారాయణ చౌదరి, బత్తిన పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### (మొదటి పేజీ తరువాయి..)

క్రమబద్దీకరణ, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 2వ విడత గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26వ తేదీన కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. కోటి వృక్షార్చనలో భాగంగా జిల్లాకు కేటాయించిన 4 లక్షల 85 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## మండల ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

*పెద్దవూర, ఆగష్టు 18 ప్రభాతవార్త:*



మండల ప్రింట్ మీడియాగా జర్నలిస్టులందరం బట్టుగూడెం శ్రీ ఇష్ట కామేశ్వర స్వామి సన్నిదిలో సమావేశం నిర్వహించారు. పెద్దవూర మండల ప్రింట్ మీడియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో 10 జర్నలిస్టులందరం కలిసి ఏకగ్రీవంగా పెద్దవూర మండల ప్రింట్ మీడియా అధ్యక్షులుగా గాలి లింగారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. మూల శేఖర్‌రెడ్డి గౌరవాధ్యక్షులుగా, కూన్‌రెడ్డి రాంరెడ్డి ప్రధానకార్యదర్శిగా, ఇరుమాది మోహన్ రెడ్డి ఉపాధ్యాక్షులుగా, సలికంటి వెంకటయ్య కోశాధికారిగా, పగిళ్ల విద్యాసాగర్, రమావత్ శోభన్‌బాబు, చిట్టిమళ్ల మురళీకృష్ణ, కర్ణ సైదిరెడ్డి కార్య వర్గ సభ్యులుగా, సోమ కృష్ణమూర్తి గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు.

# దహన సంస్కారానికి లేని ఖాళీ స్థలం

## - కనికరం లేని స్థానికులు-పోలీసులు జోక్యంతో ఆలస్యంగా జరిగిన అంత్యక్రియలు





**కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ నిర్మాణం చేసిన వైకుంఠదామం ఉన్న గ్రామాల మధ్య పోలిమేర సమస్య ప్రధాన అంశంగా మారడంతో పాటు స్థానిక గ్రామాల కట్టుబాట్లు, సాంప్రదాయాలు బలీయంగా ఉండడంతో ఓ నిరుపేద విశ్వబ్రాహ్మణకు చెందిన మేడేపల్లి అప్పయ్య మృతి చెందగా ఆ గ్రామంలో ఆ సామాజిక వర్గానికి ప్రత్యేకమైన స్మశాన వాటిక లేకపోవడంతో దహన సంస్కారాలు నిర్వహించటానికిక స్థలం లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో పోలీసులు, రెవిన్యూ శాఖ జోక్యం చేసుకోవడంతో అంత్యక్రియల ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైన ఘటన సింగరేణి మండలం లింగం బంజర గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని లింగంబంజర గ్రామంలో శుక్రవారం సాయంత్రం మోడేపల్లి అప్పయ్య (80) అనే పేద విశ్వబ్రాహ్మణుడు వయోభారంతో మరణించాడు. కుటుంబ సభ్యులు, బంధువులు అతని దహన సంస్కారాలు చేసేందుకు స్థలం కోసం గ్రామ సమీపంలో ఖాళీగా ఉన్న భూమిలో ఖననం చేసేందుకు గ్రామస్తులతో చర్చించారు. ఈ విషయంలో కొందరు గ్రామస్తులు అంగీకారం తెలిపినా కొందరు వ్యక్తులు పూర్తిగా వ్యతిరేకించి ఆ స్థలం తమదేనంటూ వాధించారు. కాగా గ్రామ పొలిమేరలోని ఇదే స్థలంలో ఒక సామాజికవర్గం వారు గతంలో ఇప్పటికే పట్టేదారు ఇచ్చిన అర ఎకరం భూమిలో పెన్సింగ్ వేసుకొని తమ సామాజికవర్గంలో ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలు చేసుకుంటున్నారు. దనాఇ పక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో గ్రామంలో మిగతా సామాజికవర్గాలు ఎవరైనా మృతి చెందితే ఆ స్థలంలో దహన సంస్కారాలు చేసుకోవడానికి వారు అడ్డు తగిలి ఆ స్థలంలోని రానివ్వడం లేదు. జీవితకాలం గ్రామానికి సేవ చేసిన పేద విశ్వబ్రాహ్మణునికి గ్రామస్తులు ఇచ్చే మర్యాద ఇదేనా...? అని కొందరు గ్రామస్తులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. గతంలో కూడా కారేపల్లి క్రాస్ రోడ్డుకు చెందిన మున్ని మేస్త్రీ అనే పేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే దహన సంస్కారాలు చేసేందుకు స్థలం దొరక్క అనేక ఇబ్బందులు పడ్డారు. చివరకు సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై పి రామారావు గ్రామానికి వచ్చి పలువురితో మాట్లాడి అంత్య క్రియలు ప్రక్రియ జరిగేలా చూడడంతో సమస్యకు పరిష్కారం దొరికినట్లు అయింది. ఇప్పటికైనా అధికారలు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సరైన చర్యలు తీసుకొని ఆయవర్గాలకు సంబంధించిన వ్యక్తులతో చర్చించి స్థల వివాదాలను పరిష్కరించే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఆ భూములను సర్వే చేసి అన్ని సామాజిక వర్గాలు దహన సంస్కారాలు చేసేందుకు స్థలం ఏర్పాటు చేయవల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# లారీ బొలేరో వాహనం ఢీ: తృటిలో తప్పిన పెను ప్రమాదం



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త** మండల పరిధిలోని పిండిప్రోలు శివాలయం సమీపంలో లారీ బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో బొలెరో వాహనంలో ఉన్న డ్రైవర్, క్లీనర్‌కి ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ నుండి చేపల లోడుతో ఖమ్మం వెలుతున్న బొలెరో వాహనానికి ఖమ్మం నుండి వరంగల్ వైపు వెలుతున్న లారీ అతివేగంగా వచ్చి బొలెరో వాహనం డీకొనగా నుజ్జు నుజ్జు లయినది. బొలెరో వాహనంలో ఉన్న డ్రైవర్ వీరన్న, క్లీనర్ లోకేష్‌కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. లారీ వేగానికి బొలెరో వాహనం నుజ్జు నుజ్జు కాగా వాహనంతో ఉన్న డీజిల్ రోడ్డుపై ప్రవాహంగా వెళ్ళటంతో ఆ సమయంలో మిస్‌ఫైర్ అయితే పెను ప్రమాదం జరిగేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్థానిక పోలీసులుసంఘటన స్థలానికి చేరుకొని వాహానాలను పంపిచారు.

## తల్లాడలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త** సర్దార్ పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన తల్లాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ సీనియర్ ఆఫీసర్ సురేష్ గౌడ్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లాడ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల నాగయ్య, మొక్క బసవయ్య, సురేష్, బొడ్డు రామలక్ష్మణుడు, మొక్కా కృష్ణార్జున్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, జివిఆర్, గోపిగౌడ్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఈసుబ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బుసిరెడ్డి పౌండేషన్ అన్నదానం

**హాలియా,** :మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన కుంచం లింగస్వామి మృతి చెందడంతో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిఅన్నదానం చేశారు. నియోజకవర్గంలో చనిపోయిన నిరుపేద కుటుంబాలకు తనవంతు అర్థిక సహాయం చేస్తానని పేర్కొన్నారు.

## థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త** నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం, పడమటిపల్లి తండాకు చెందిన గిరిజన మహిళ వి. లక్ష్మీబాయిపై లాఠీ ఛార్జీ చేసి, థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఎల్బి నగర్ ఎస్సై, పోలీస్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన తల్లాడలో మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా గిరిజన మహిళలపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరగటం దౌర్భాగ్యం అన్నారు. గిరిజనులపై దాడులు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు నాయక్, నందా నాయక్, శంకర్ నాయక్, తావు నాయక్, సైదా నాయక్, భాస్కర్, నరసింహా నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం సీనియర్ నాయకుడు వీరస్వామి మృతి



**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** చెన్నారం గ్రామంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు కుమ్మరి వీరస్వామి (89) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మృతుడు వీరస్వామి భౌతికకాయం పై ఎర్రజండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, వందనపు నాగేశ్వరరావు, బండి రామ్మూర్తి, ఎస్‌కే.మదార్, పగడాల నాగేశ్వరరావు, కొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేలకొండపల్లిలో విద్యుత్ సరఫరా బంద్

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** ఈ నెల 19వ తేదీ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు నేలకొండపలి ్ల మండలం లోని కొత్తకొత్తూరు, బుద్దారం సబ్‌స్టేషన్‌ల

పరిధిలో విద్యుత్ మరమ్మత్తు పనుల దృష్ట్యా కరెంట్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపలి ్ల మండల విద్యుత్ ఏఇ కే.రామారావు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, ఆరెగూడెం, ఆచార్లగూడెం, కొరట్లగూడెం, పైనంపల్లి, అనాసాగరం, బుద్దారం, రాయగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. వియం. బంజర్ పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన భోగి జగదీష్ (30) మద్యానికి బానిసై, ఎంతకీ మానటం లేదని భార్య అనురాధ భర్తను వదిలి పుట్టింటికి వెళ్ళింది. దీంతో శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి ముత్యవతి పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనగా, పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

## ఇద్దరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**కరకగూడెం,ప్రభాతవార్త:** కులం పేరుతో దూషించినందుకు శుక్రవారం కరకగూడెం పోలీస్‌స్టేషన్లో ఇద్దరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సమత్ భట్టుపల్లి గ్రామానికి చెందిన కొమరం లక్ష్మికాంత ఫిర్యాదు మేరకు తన భర్త కొమరం ఇంద్రరయ్య పై అదే గ్రామానికి చెందిన మాదాసు శ్రీను,అతని భార్య అరుణ ఇదకదరు కలిసి ఇంద్రయ్యను అకారణంగా కులం పేరుతో దుర్బాషలాడుతూ కర్రలతో ముఖం,వీపుపై రక్తం కారేలా గాయపరిచారని ఫిర్యాదు ఇవ్వగా ఏఎస్ఐ పాపయ్య,మాదాసు శ్రీను,అతని భార్య అరుణపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసే నమోదు చేసి మణుగూరు డీఎస్పీ రాగవేంద్రరావు దర్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో ముమ్మరంగా మిర్చి నాట్లు



**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** రైతులు ముమ్మరంగా మిర్చి నాట్లు వేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి శుక్రవారం మిర్చి నాట్లను పరిశీలించారు. రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి నాట్లు వేసి మెళకువలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు. అనంతరం ఆమె రైతులకు మిర్చి నాట్లు పై పలు సూచనలు చేశారు. 6వారాల వయస్సు గల మొక్కలను నాటుకోవాలని, ప్రొట్రేలులలో నారు పెంచుకున్నట్లయితే నారు దృడంగా పెరగడంతో పాటుగా నారు కుళ్ళు, వైరస్‌తెగులు ఆశించే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు.

**- నారు నాటే విధానం:** 6వారాల వయస్సు గల నారును 200లీటర్ల నీటికి 400గ్రాముల అజోస్పిరిల్లం +400గ్రాముల పోస్పో బ్యాక్టీరియా కలిపిన ద్రావణంలో 10 నుండి 20 నిమిషాలు వేర్లు ముంచి నాటుకోవాలి. ఈ కార్యక్రమంలో రైతులు హట్కర్ రాజేశ్వరి, బానోత్




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలో విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9.30 నుండి 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున భద్రాచలం పట్టణ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్‌ను ప్రారంబించిన ఎంవీఐ తిరుపతి

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో వెంకటరమణ ఏజెన్సీస్ వారు ఏర్పాటు చేసిన పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్‌ను భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తోట తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనం నడపాలని వాహనదారులకు సూచించారు.

## అప్సరలాడ్జీపై దాడి

### పేకాట రాయుళ్ళు అరెస్టు ..?

### -పట్టణ ప్రముఖ రాజకీయనాయకులు, వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలోని అప్సర లాడ్జీలో భారీ స్థాయిలో పేకాట నిర్వహిస్తున్నారని పక్కా సమాచారంతో శుక్రవారం దాడులు నిర్వహించిన స్థానిక పోలీసులు సుమారు 8 మంది ప్రముఖులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాలలోకి వెళితే .. గత కొంతకాలంగా భద్రాచలంలోని లాడ్జీలను, ప్రముఖుల ఇండ్లను పేకాట స్థావరాలుగా చేసుకుని భారీ స్థాయిలో జూదం నిర్వహిస్తున్నారని సమాచారం తెలియడంతో పోలీసులు పక్కా నిఘా పెట్టారు. అయితే శుక్రవారం భద్రాచలంకు చెందిన రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు, కాంట్రాక్టర్‌లు సుమారు 8 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడులు నిర్వహించి రూ.1,55,350 నగదుతో పాటు 8 సెల్‌ఫోన్‌లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని జూదమాడుతున్న 8 మంది వ్యక్తులను స్థానిక సీఐ నాగరాజురెడ్డి,ఎస్సై పివీఎన్ రావులు పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## ఇద్దరు జేబు దొంగలు అరెస్టు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలో బస్టాండ్‌లోని ప్రయాణికులను టార్గెట్ చేసి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు జేబు దొంగలను శుక్రవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. భద్రాచలం నుండి కొత్తగూడెంకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు లోని ప్రయాణికుల వద్ద జేబు దొంగతనం జరిగిందన్న సమాచారంతో భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద పోలీసులు గస్తీ నిర్వహించి భద్రాచలంకు చెందిన ఇద్దరు వానపల్లి సతీష్, కోట జంపయ్యలను పట్టుకున్నారు. వీరు కొత్తగూడెం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి యొక్క పర్సు ను జేబు నుండి దొంగిలించుతుండగా గమనించి గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు, పోలీసు రెడ్‌హ్యాండెంట్‌గా పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. పోలీసు వారు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. అరెస్టు చేసిన పోలీసులకు భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, ఎస్సై పీ.వీ.ఎన్.రావులు పాల్గొన్నారు.

### గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు విచారణ

# ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

*కొత్తగూడెం, ఆగష్టు 18 - ప్రభాతవార్త:*
గృహలక్ష్మీ పథకానికి వచ్చిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. శుక్రవారం గృహలక్ష్మీ ధరఖాస్తులు విచారణ ప్రక్రియపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్‌కమీషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఈ పథకానికి 86,773 ధరఖాస్తులు వచ్చాయని,



17వ తేదీ గురువారం వరకు 51 వేల ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. విచారణలో అర్హుల, అనర్హుల జాబితా సిదనదం చేయాలని చెప్పారు. విచారణ పూర్తి అయిన ధరఖాస్తులు ప్రత్యేక టీములు ర్యాండం తనిఖీలు చేయాలని అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో విచారణ ప్రక్రియను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. పథక అమలులో అర్హుల జాబితా ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని అన్నారు. వచ్చిన ధరఖాస్తుల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ జరగాలని అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్‌సలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*
బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం మేరకు డిప్యూటీ తహసిల్దార్(సివిల్ సప్లై) వెంకటేశ్వర్లు శుక్రవారం దాడులు నిర్వహించి ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అంజనాపురం గ్రామానికి చెందిన నెమలిపురి ప్రభాకర్ అనే వ్యాపారి రేషన్ కార్డు దారుల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ ఉంచి ఆటోల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నాడని సమాచారం మేరకు భద్రాచలం డిప్యూటీ తహసిల్దార్(సివిల్‌సప్లై) కే.వెంకటేశ్వర్లు ప్రభాకర్ ఇంటిపై దాడులు నిర్వహించి ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేసి సమీపంలో చౌక దుకాణానికి అప్పజెప్పారు. ఈ దాడిలో ఎస్ఐ రాజ్‌కుమార్, ఏసోబు, సిబ్బంది దురరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెంలో 5కే రన్

*కొత్తగూడెం, ఆగష్టు 18 - ప్రభాతవార్త:*
ఈ నెల 19వ తేదీన శనివారం ఉదయం 6 గంటలకు కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో జరిగే ఐ లవ్ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5కే రన్‌ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పిలుపునిచ్చారు. ఈ మేరకు కొత్తగూడెంలో పోస్టాఫీస్ సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి మండలంలోని సెంట్రల్ పార్కు వరకు, ఇల్లెందులో గోవింద్ సెంటర్ నుంచి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సుదిమళ్ల స్టేజి వరకు, అశ్వారావుపేటలో రింగ్‌రోడునడ ఉంచి ఊట్లపల్లి వరకు, భద్రాచలంలో బ్రిడ్జి పాయింట్ చెక్‌పోస్టు నుంచి కూనవరం రోడ్‌లోని సీఆర్‌పీఎఫ్ క్యాంపు చెక్‌పోస్టు వరకు 5కే రన్ ఉంటుందని, అన్ని శాఖల సిబ్బంది, ప్రైవేట్, ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 5కే రన్ నిర్వహించే మార్గాల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు.

## కోటి వృక్షార్చనలోమొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

*కొత్తగూడెం, ఆగష్టు 18 - ప్రభాతవార్త:*
ఈ నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కోటి వృక్షార్చనలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. 26వ తేదీన చేపట్టనున్న కోటి వృక్షార్చన కార్యక్రమంపై శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 948 ప్రదేశాల్లో 4 లక్షల 85 వేల మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. ఈ నెల 26వ తేదీన ఏక కాలంలో జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మర్కోడు గ్రామపంచాయతీలో గోడ కుటుంబాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మర్కోడు గ్రామంలో గౌడ కులస్తులంతా మహిళలు తమ వృత్తి ధర్మమైన మోకు ముస్తాదులతో అధిక సంఖ్యలో పాల్గొని గ్రామమంతా మారుమోగిపోయేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నినాదాలు చేస్తూ ర్యాలీ చేసి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, గౌడ సంఘ పెద్దమనిషి తాళ్లపల్లి వెంకన్న జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన గౌడ సభలో మండల అధ్యక్షుడు కాసబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన గౌడ సభలో గౌడ సంఘ పెద్ద మనుషులు తాళ్లపల్లి వెంకన్న, రామ్మూర్తి, రేసు ఎల్లయ్య, తాళ్లపల్లి నవీన్, కుర్ర కమల మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్మరిస్తూ ఆయన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లాలని, 373వ జయంతి సందర్భంగా గౌడ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు గౌడ సంఘం గురించి పాటను రాసిన పాటను పాడిన ప్రొడ్యూసర్ బైరు ప్రాద్, ముత్తాపురం ఉపాధ్యాయుడు శంకర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తిని వెంకటేశ్వర్లు, శ్రీరాం, సమ్మయ్య, రణం మల్లికార్జున్, తాళ్లపల్లి శ్రవణన, కోంపెల్లి సాంబయ్య, వగలబోయిన సతీష్, తాల్లపల్లి శేఖర్, తాళ్లపల్లి సాయన్న, తాళ్లపల్లి రవి, చామకూరి నరేష్, మర్కోడు గౌడ సంఘ యూత్ మర్కోడు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

*ప్రభాతవార్త, జనగామ, ఆగష్టు 18;*
గౌడ అఫిషియాల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా జరిపించారు.ఈమేరకు సంఘం అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ అధ్వర్యంలో వేడుకలను జనగామ ప్రధాన కూడలీలో జరిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బహుజనులు ఎకమై పోరాడితే రాజ్యధికారం సాధించవచ్చని నిరుపించిర గొప్ప వీరుడు బహుజనుల ఆదర్శన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.రాబోవు ఎన్నికల్లో గౌడ్‌లకుఎక్కువ సిట్లను కెటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాఅధ్యక్షులు కుర్రెముల యాదగిరిగౌడ్,గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా పరశురాములు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ రాజబోస్, కోశాధికారి మడిపల్లి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల ప్రభాకర్, బైరవపల్లి శ్రీనివాస్, దూడల రమేష్, రాజా సంపత్‌గౌడ్‌తదితరులు ఉన్నారు.

# నడికూడ మండలంలో ఎమ్మెల్యే చల్లా పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

### నడికూడకు పోలీస్‌స్టేషన్ సాంక్షన్, భవనంకు నిదులు మంజూరు





**నడికూడ, ప్రభాతవార్త:**
హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులతో పర్యటించారు. చర్లపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మనఊరు మనబడిలో భాగంగా 33.90 లక్షలతో ప్రాథమిక పాథమిక పాఠశాలలో పూర్తయిన మౌళిక వసతుల కల్పన పనులను ప్రారంభించారు. అలాగే రాయపర్తి గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో రాయపర్తి గ్రామం నుండి నడికూడ వరకు నూతన బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నడికూడ మండల కేంద్రంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తర్వాత నడికూడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు అద్యక్షతన నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నడికూడను మండల చేసి అభివృద్ధి చేయడం జరుగుతుంది అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని బిసి బంధు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణకు అదాయం వస్తుందని అర్హులందరికి 2 వేల పించను ఇవ్వడం జరుగుతుందన్నారు. నడికూడలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే మండల కేంద్రంలో డబుల్ రోడ్డు కూడా పూర్తి చేస్తామని అన్నారు. నాకు 3 వేల ఇండ్లు వచ్చాయని నడికూడకు 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తానని చెప్పారు. అలాగే గ్రామాల్లో స్వచ్చత కోసం అన్ని వసతులు కల్పించడం జరిగింది దీంతో గ్రామాలు పరిశుభ్రతతో ఉంటున్నాయని అన్నారు. అదేవిదంగా స్త్రీనిధి వడ్డీలు ప్రభుత్వం పే చేయడం లేదని మహిళలు తెలుపగా స్త్రీనిది వడ్డీలు పే చేసే విదంగా చూస్తానన్నారు. నడికూడకు పోలీస్‌స్టేషన్ మంజూరయి పోలీస్‌స్టేషన్ భవనంకు 3.5 కోట్ల రూపాయలు మంజూరయినట్లు ఎమ్మెల్యే తెలపడం జరిగింది. త్వరలోనే శంకుస్థాపన చేసి భవన నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక నుండి కొత్త బిచ్చగాల్లు వస్తారని ఊర్ల పేరు తెలువని వాళ్ళు ఎమ్మెల్యే అవుతానని వస్తున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పిటిసి కోడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి, ఎంపిటిసి అప్పం చేరాలు, ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో నాగరాజు, మరియు వివిద శాఖల అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉర్సు ప్రసూతి హాస్పత్రిపై నిర్లక్ష్యం తగదు

### నిరుపేద ప్రజలకు వైద్యం ఆరోగ్యం దూరం అవుతుంది

### పందులకు కుక్కలకు నిలయం అవుతున్న ప్రసూతి ఆసుపత్రి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ బాబు

**వరంగల్ ఆగష్టు 18 ప్రభాతవార్త:**
వరంగల్ లో గ్రూపు రాజకీయాలతో నగర ప్రజలకు మెరుగైన వైద్యం దూరం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ బాబు అన్నారు. దిన ప్రతికల్లో సామాజిక మాధ్యమాల్లో కథనాలకు స్పందించి వరంగల్ తూర్పులోని ఉర్స్ ప్రసూతి హాస్పటల్లో శుక్రవారం స్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు మోహన చారి, మాచర్ల చిన్నారావులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ మాట్లాడుతూ నగరానికి చెందిన ఉర్సు ప్రసూతి హాస్పటల్ ఆవరణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని అసలే ప్రభుత్వ ప్రోత్సాహం లేక ఎన్నో కోట్లు ఖర్చు చేసి నిర్లక్ష్యానికి గురవుతున్న ఈ దావకాన కుక్కల ఆవాసానికి కేంద్ర బిందు వైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్న మంత్రి వర్యులు ఒక గ్రూపు, ఎమ్మెల్యే నరేందర్ ఒక గ్రూపులో ఉండడంతో ఆరోగ్య శాఖకు చెందిన హరీష్ రావుతో సక్యత లేకపోవడం వల్ల ఆరోగ్యనికి సంబంధించిన స్థానిక దావఖానాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలియజేశారు. పేదల ప్రభుత్వం వైద్యంలో ముందంజలో ఉన్నామని గొప్పలు చెప్పే కేసిఆర్ కేటీర్ హరీష్ రావులు వరంగల్ నగరానికి పునర్ జీవరం పోసిన ఉర్సు ప్రసూతి హాస్పత్రిలో కుక్కలు పందులు స్వైర విహారం చేస్తున్నాయని పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త హాస్పత్రుల సంగతి పక్కన పెట్టి ఉన్న హస్పత్రిలో కనీస సౌకర్యాలు కలిపించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంత వాసులకు సుమారు లక్ష



మంది ప్రజలకు అందుబాటులో ఉండే హాస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేయడం బాధాకరం అన్నారు. ఇంటి ముందు హాస్పిటల్ అభివృద్ధి వదిలిపెట్టి కోట్లతో కొత్త హాస్పిటల్ పెడుతామణి గొప్పలు చెప్పడానికే అధాకార పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులు తక్షణమే ప్రసూతి హాస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని ఉమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని కల్లిబొల్లి మాటలు చెప్పే నాయకులకు దూరంగా ఉండాలని ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలను ప్రవేశపెట్టిన బిజెపి తరపున నిటబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఒంటెల ప్రసాద్, స్థానికులు దాసి అజయ్, కొండమీది యుగేందర్ షేర్ల అనిల్, ఊరుగొండ రండజిత్, గుళ్ళపెల్లి సదడానందం, పేర్న్ సాంబయ్య, బండారి ఉమామహేశ్వర్, చిప్పసుమన్, రాజు, రాంపల్లి రాజేష్, బజ్జూరి మల్లేశం, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**హాలియా, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌ను అయన సందర్శించి విద్యార్థుల మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు గత కొంతకాలంగా పురుగులు ఉన్న బియ్యాన్ని వండిపెడుతున్నారని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్, ఎంఈవో అధికారులతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చూడాలని అయన సూచించారు. కార్యక్రమంలో కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, గౌని సుధారాణి, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, రిక్కల సుధాకర్‌రెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, మజహార్, కుకుడాల అంజనేయులు, సుధాకర్, రమణారెడ్డి, మహ్మద్ సాజీద్, సైదులు, సింగారపు నగేష్, నరసింహా, రంజిత్, వసంతకుమార్ తదితరులు ఉన్నారు.




# గీత కార్మికునికి ఆర్థిక సాయం



**ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 18**
సర్వాయి పాపన్నగౌడ్ జయంతి పురస్కరించుకుని ఖమ్మం ప్రభుత్వ ప్రధానుపత్రి ఏఓ డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ శుక్రవారం గీత కార్మికునికి అండగా నిలిచారు. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెం దిన అనబోతు వీరబాబు తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం అయ్యాడు. అతనిది పేద కుటుంబం కావడంతో పూటగడవడమే కష్టంగా ఉంది. ఈ క్రమంలో అతని పరిస్థితి తెలుసుకుని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అతని వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అతని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం కందుల పాపారావు, రెండో వార్డు సభ్యులు మరీదు వెంకయ్య, మంద సోమయ్య, కందుల వెంకటయ్య, మరీదు నాగభూషణం, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకట్రావు, మరీదు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి



**ముదిగొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు 300ల మంది విద్యార్థులతో భారీ ర్యాలీతోవెళ్ళి తహాశీల్దార్ ఆఫీస్ నుండి ముట్టడి చేశారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రం మండల ప్రజా పరిషత్ అదికారికి శుక్రవారం అందజేశారు. ఎస్ఎఫ‌ఐ జిల్లా అద్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు గడుస్తున్నప్పటికి ఇంకా విద్యార్థులు పాఠ్యపుస్తకాలు నోట్స్, బుక్స్, యూనిఫామ్స్ అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నా రన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకుండా మోసం చేస్తున్నారని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు నానా అవస్థలు పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ చార్జీలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ వెంకట్, సీహెచ్ రాజు, బంక చరణ్, బాను, ఇరుకు గోపి, మనోహర్, మహేష్, వెంకటేష్, రోహిత్, గోపి, పవన, నవీన్, లతీష్, గణేష్, మోనో కళ్యాణి, శ్రావణి, స్వాతి, ఈశ్వరి పాల్గొన్నారు.

# భిక్షంరెడ్డిని పరామర్శించిన జానారెడ్డి

**హాలియా, అగస్టు 18, ప్రభాతవార్త:**
మండలంలోని పంగవానికుంట గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేరా భిక్షంరెడ్డిని నల్లగొండలోని లివర్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అయనను మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. డాక్టర్లతో అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లగొండ టౌన్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*పాల్వంచ, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని తన నివాసంలో 99 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నిరుపేద కుటుంబాలకు కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్,ఆసరా పింఛన్లు, గృహలక్ష్మీ పథకం పేరుతో సబ్సిడీ ఇల్లు, కులవృత్తుల పేరుతో బీసీలకు లక్ష రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు.



డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ నాగరాజు, డీటీ శ్రీరాం వినయశీల, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, మార్గం గురవయ్య పాల్గొన్నారు.

## త్రివేణిలో యోగా శిక్షణా తరగతులు

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న త్రివేణి పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఛాంపియన్స్ గా బాలికల విభాగంలో లక్ష్మీసాహితి (ప్రథమ), వేద సంహిత (ద్వితీయ), అన్విత (తృతీయ) స్థానాలు సాధించగా బాలుర విభాగంలో రాధాకృష్ణ (ప్రథమ), అనురాఘ్ (ద్వితీయ), నౌహిద్ (తృతీయ) స్థానాలు సాధించారు. వారిని త్రివేణి డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందించారు.

## సీజనల్ వ్యాధులపై గొత్తికోయలకు పోలీసుల అవగాహన

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



మండలంలోని మారుమూల గొత్తికోయ గ్రామాల్లో ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధుల పట్ల పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని గంగామ్మతల్లి గుంపు గ్రామంలో సీఐ పెద్దన్నకుమార్ ఆధ్వర్యంలో గొత్తికోయ గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన కొత్వాల

*పాల్వంచ, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*

పాల్వంచ నూతన తహసీల్దార్‌గా శుక్రవారం నాడు సీహెచ్ నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, మార్గం గురవయ్య, నాయకులు పూసల విశ్వనాథం, చిన్న వెంకటరామయ్య, కాటారపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచ తహసీల్దార్‌గా నాగరాజు

*పాల్వంచ, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



పాల్వంచ తహసీల్దార్‌గా సీహెచ్ నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రంగా ప్రసాద్‌ని కలెక్టరేట్‌లో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ కావడంతో కొంతకాలం డిప్యూటీ తహసీల్దార్ ఇంచార్జిగా తహసీల్దార్ వినయశీల కొనసాగారు. ఆయన స్థానంలో చుంచుపల్లి తహసీల్దార్ నాగరాజు బాధ్యతలు చేపట్టారు.

## వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న

**- బీఎస్పీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి**

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



యుద్దాలు వద్దురా... కొడకా మనది గీత వృత్తి.. అది చేసే బ్రతకాలి అని సర్వాయి పాపన్న తల్లి అన్నప్పుడు తాటిచెట్టు ఎక్కితే ఎమోస్తదమ్మ... ముంతకల్లు తప్ప... కొడితే గోల్కొండ కోటనుకొట్టాలి... రాజై పాలించాలని రాజ్యాన్ని ఏలిన, వెన్నుచూపని బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్నగౌడ్ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా పార్టీకార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 12 మంది స్నేహితులతో పాపన్న మొదలు పెట్టిన గెరిల్లా సైన్యం అటు స్థానిక దొరల, జమీందార్ల, ఇటు మొఘల్ సైనికులపై దాడులు చేసి గడీల దొరల గుండెల్లో రైళ్ల పరిగెత్తించి గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన ధీరుడు యోధుడు పాపన్నగౌడ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, కవిత, నీల, శరద, హారిక, సునీత పాల్గొన్నారు.

## వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్‌ల నూతన కమిటీలు ఏర్పాటయ్యాయి. యూనియన్ కేంద్ర కమిటీ కార్యాలయం శేషగిరిభవన్‌లో వేరువేరుగా జరిగిన మహాసభలో యూనియన్ ప్రతినిధులు ఎన్నుకున్న నూతన కమిటీలను శుక్రవారం ప్రకటించారు. యూనియన్ ఏరియా బ్రాంచి కార్యదర్శిగా వట్టికొండ మల్లికార్జున్‌రావు, కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శిగా రమణమూర్తిలతో పాటు కౌన్సిల్ సభ్యులు, ప్రతినిదులను ఎన్నుకున్నారు.

## వృత్తి శిక్షణా కోర్సుల శిక్షకులకు, నేర్చుకునే అభ్యర్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



సింగరేణి సేవా సమితి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను సింగరేని ఉద్యోగుల భార్యలకు, పిల్లలకు పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు నిర్వహించే వివిధ వృత్తి శిక్షణ కోర్సులైన ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్, స్పోకెన్ ఇంగ్లీష్‌కోర్సుల్లో 3 నెలల కాల పరిమితి కోసం శిక్షణ ఇచ్చేందుకు అనుభవం, అర్హత కలిగిన శిక్షకుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీఎం పర్సనల్ బసవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకోవడానికి ఆసక్తి కలిగిన మహిళల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందజేయబడుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీలోపు హెడ్డాఫీస్‌లోని కమ్యూనికేషన్ విభాగంలో అందజేయాలని సూచించారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలోని లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు స్థానిక క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, తులసిరెడ్డి, ప్రధానకార్యదర్శి సంపు, కౌన్సిలర్లు, ఎంపీటీసీల జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనర్‌రావు మృతికి అధికారుల సంతాపం

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో పనిచేస్తూ మరణించిన ఎస్ఈ గోవర్ధన్‌రావుకు సీఎంవోఏఐ సభ్యులు నివాళులర్పించారు. కార్పోరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెంట్ల జీఎంలు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియాతో మంచం పట్టిన మహ్మద్‌నగర్

**- మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నా నివారణ కాని రోగాలు**

**- పడకేసిన పారిశుధ్యం వల్లే గ్రామానికి ఈ దుస్థితి**

**- పక్షం రోజులైనా కన్నెత్తి చూడని గ్రామ కార్యదర్శి**





చండ్రుగొండ, ఆగస్టు 18 - (ప్రభాతవార్త): మండల పరిధిలోని తిప్పనపల్లి శివారు మహ్మద్‌నగర్ ప్రజలు సీజనల్ వ్యాధులతో మంచం పట్టారు. గత పదిహేను రోజులుగా 40 మందికి పైగా డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో సతమతమవుతున్నారు. గడిచిన వారం రోజుల్లో రెండుసార్లు చండ్రుగొండ వైద్యాధికారి తనూజ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వ్యాధి ఎక్కువగా ఉన్న రోగులకు చండ్రుగొండ ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందిస్తున్నారు. అయినా గ్రామంలో రోజురోజుకు జ్వర పీడితులు పెరుగుతున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత దారుణంగా ఉంది. వీధులన్నీ బురద చెత్తా చెదారంతో నిండి ఉన్నాయి. తాగునీరు సైతం కలుషితం అవుతుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి గత కొంత కాలంగా మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచి పోయింది. జ్వరాలు రోజురోజుకు పెరుగుతండటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తాగునీరు, పారిశుధ్యం నిర్వహణ లేకపోవడం వల్లే గ్రామంలో ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

జూలూరుపాడు, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ ఎలవెంట్స్ తీసుకుంటూ స్థానికంగా ఉండని టీచర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాల సమయంలో కూడా బయటికి వస్తున్నారని అన్నారు. కొత్తగూడెం, ఖమ్మం నుంచి వస్తూ సమయం మించి వస్తున్నారని ఆరోపణ చేశారు. విద్యార్థి సంఘాలను విద్యాలయాల్లోకి రానివ్వకుండా మీడియాను రానివ్వకుండా ఉపాధ్యాయులు తమ ఇష్టానుసారంగా వస్తున్నారని అన్నారు. మండలంలోని విద్యార్థులకు చదువు అందే పరిస్థితి లేదని అన్నారు. అనేకమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంల లేదని అన్నారు. ఈ సమావేశంలో బోడా అభిమిత్ర, పవన్, వంశీ, సాయి, శరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులు

ములకలపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):



ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులను ప్రముఖ వ్యక్తిత్వ వికాస బోధకులు, సైకాలజిస్ట్ గాజుల్ల వీరభద్రం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలను ఉద్దేశించి సూచనలు, సలహాలు అందజేశారు. పాజిటివ్ థింకింగ్ ఏ విధంగా అలవర్చుకోవాలి, గోల్‌సెట్టింగ్ ఏ విధంగా ఉండాలి, దానికి ఎలా సిద్ధమవ్వాలి, పిల్లలు వత్తిడికి గురికాకుండా ఏ విధంగా ఉండాలి, పరీక్షలంటే భయం ఉండకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సమస్య వస్తే దానిని ఎలా అధిగమించాలనే వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల యాజమాన్యం వీరభద్రాన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చావా రాజేశ్వరి, మైలగాని చంద్రమౌళి, రామకృష్ణ, సుధాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఠాణాకు చేరిన క్రికెట్ గొడవ

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



పట్టణంలోని ఎస్‌కేటీ అపార్ట్‌మెంట్స్ సమీపంలో జీఆర్‌బస్తీకి సంబంధించిన యువత కొందరు క్రికెట్ ఆడుతున్నారు. ఆ సమయంలో చిన్న మనస్పర్ధ రావడంతో ఒకరినొకరు తిట్టుకుంటూ ఉండగా అది గమనించిన బ్లూకోల్ట్స్ సిబ్బంది చూసి ఇరువర్గాలను కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. యువత తల్లిదండ్రుల సమక్షంలో అందరూ చదువుకునే విద్యార్థులు అయినందున గొడవలు పెట్టుకోవద్దని, రాత్రులు తిరగవద్దని, కేసులు ఉంటే ఎలాంటి ఉద్యోగాలు రావని సీఐ మురళీ కౌన్సిలింగ్ ఇచ్చారు.

## లాడ్జిల ఓనర్లతో సమావేశం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని హోటళ్లు, లాడ్జిల ఓనర్లతో త్రీటౌన్ సీఐ మురళీ సమక్షంలో సమావేశం నిర్వహించారు. హైజనిక్ మెయింటినెన్స్, ప్రాపర్ పార్కింగ్, సీసీటీ కెమేరాలు ఏర్పాటు తదితర వాటిపై మాట్లాడారు. ఎవరైనా సరే హోటళ్లలో స్టే చేయడానికి వస్తే వారి వద్ద నుంచి సరైన పత్రాలు తీసుకొని వారికి రూములు ఇవ్వాలని, ఇన్ టైం, క్లోజింగ్ టైం తదితర వాటిపై ఆయన సమీక్షించారు.






## నేడు మూడ్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జూలూరుపాడు, ఆగస్టు 18 - (ప్రభాతవార్త): మండలంలోని మూడ్ సబ్ స్టేషనల్ల పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీష్ తెలిపారు. జూలూరుపాడు, పడమటి నర్సాపురం, పాపకొల్లు సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## గ్రామాల్లో హెల్త్ క్యాంపులు

జూలూరుపాడు, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



మండలంలోని కొత్తూరు, అన్నారుపాడు సబ్ సెంటర్ పరిధిలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమార్, హెచ్‌వీ రాధిక, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక పాపన్నగౌడ్

చుంచుపల్లి, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. శుక్రవారం పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాస్, రవి, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎంపీపీ

చుంచుపల్లి, ఆగస్టు 18 - (ప్రభాతవార్త):



మండలంలోని ఎన్‌కేనగర్ పంచాయతీ బదావత్ తండాలో బండి రాంచందర్ భార్యకు రూ. 60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ బదావత్ శాంతి చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంజూరైన ఈ చెక్కును ఎంపీపీ స్వయంగా ఇంటికెల్లి ఇచ్చారు. కో ఆప్షన్ మెంబర్ ఆరిఫ్‌ఖాన్, బుర్ర రామారావు, కనుకుంట్ల రవి, దీపక్, జగదీష్‌లు పాల్గొన్నారు.

# అధికారులే గైర్హాజరైతే ఎలా..?

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు

సమస్యలను లేవనెత్తని సభ్యులు

గంటన్నరలో ముగిసిన సమావేశం



కరకగూడెం,ప్రభాతవార్త: ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైతే ఎలా అని ఎంపీపీ రేగా కాళిక ఆగ్రహం వ్యక్తం చేశారు.గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబధి శాఖల ఉన్నతాధి కారులకు సభా తీర్మానం చేసి నివేదించాలని ఎంపీడీవో శంకర్‌కు సూచించారు.ప్రతీ 3 నెలలకు ఓ సారి నిర్వహి చే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది.ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు,అభివృద్ధిపై చర్చిం చేందుకు అవకాశమున్నా తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు.శుక్రవారం కరకగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది,16 మంది సర్పంచులకు గాను 8 మంది సమావేశానికి హాజరుకాగా,8 మంది గైర్హాజరయ్యారు. 3 ఎంపీటీలకు గాను,ఒక్కరు హాజరుకాగా ఇద్దరు గైర్హాజరయ్యారు.పలు శాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు, సమావేశం ప్రారంభమయ్యాక కూడా అధికారుల, ప్రజాప్రతినిధుల రాక కొనసాగింది.పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాలేదు,దీంతో సమావేశం గంటన్నరలో ముగిసింది.ఈ సందర్భ ంగా జడ్పిటీసీ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిదులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సభ్యులు అడగిన ప్రశ్నలకు సమాదానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారే రాక పోతే సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా ప్రతినిధులు అందిపుచ్చు కోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రశ్నించేతత్వమే బలమన్నారు. ప్రజా ప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



## ఐటిఐ 3వ విడత అడ్మిషన్‌లు ప్రారంభం

భద్రాచలం, ప్రభాతవార్త : ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2023 -2024 విద్యా సంవత్సరానికి గాను 3వ విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు 19.08.2023 నుండి 30.08.2023 వరకు అని, ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణా సంస్థ కృష్ణసాగర్ ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మణ్ తెలియజేశారు. అభ్యర్థులు ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు 10వ తరగతి పాసై, 01.08.2023 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు.

## వైభవోపేతంగా హనుమాన్‌చాలీసా వేదపారాయణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఖమ్మం ఉభయ జిల్లాల కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం అశోక్‌నగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీరామభక్త ఆంజనేయస్వామి వారి ఆలయం నందు రామాయణంపై ధార్మిక ఉపన్యాసం, శ్రీరామభక్త ఆంజనేయస్వామి మహిళాభక్త మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, క్రిష్ణకుమారి, రామలక్ష్మి, కళ్యాణి, లలిత, సూర్యకుమారి, వెంకటరామన్, శిరీష, ఆలయ అర్చకులు నరసింహాచార్యులు పాల్గొన్నారు.



## గృహలక్ష్మీ పథకం సర్వేను పరిశీలించిన ఎంపీపీ, నోడల్ అధికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలు సేకరించేందుకు దుమ్ముగూడెం మండలంలో గత రెండు రోజులుగా సర్వే జరుగుతుంది. శుక్రవారం కొత్తదంతెనం గ్రామపంచాయతీలో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి చేస్తున్న లబ్ధిదారుల సర్వేను దుమ్ముగూడెం నోడల్ అధికారి బి.సులోచనరాణి, ఎంపీపీ రేసులక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేసులక్ష్మి మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం పేద మధ్య తరగతి కుటుంబాలకు గృహలక్ష్మీ పథకం ద్వారా సొంత ఇంటికల నెరవేరుతుందని, దశల వారీగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేసి అర్హులైనందరికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతుందని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎం.డి.జానిపాషా, బట్టిగూడెం సర్పంచ్ సరియం సీతారాం, దామెర్ల శ్రీనివాసరావు, మోతుర్కూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొర్సా లక్ష్మీ సాధించిన విజయాలు యువతకు స్ఫూర్తిదాయకం

-హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రశంసలు

-హర్యానా రాజ్‌భవన్‌కు లక్ష్మీకు ఆహ్వానం

-పత్రిక ప్రకటన విడుదల చేసిన హర్యానా రాజ్‌భవన్ వర్గాలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం ఏజెన్సీలోని ఆదివాసీ ఆణిముత్యం అయిన కొర్సా లక్ష్మి సాధించిన విజయాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని,ఏజెన్సీ లో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి బీహార్‌లోని పాట్నాలో ఐఐటీ సీటు సాధించిన తీరు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హర్యానా రాజ్‌భవన్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గవర్నర్ బండారు దత్తాత్రేయ భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామానికి చెందిన కొర్సా లక్ష్మి అనే ఆదివాసీ విద్యార్థినిని ఫోన్ ద్వారా అభినందించారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన కొర్సా లక్ష్మి జాతీయ పోటీ పరీక్షల్లో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌లో ఉత్తమ ప్రతిభను కనపర్చి బీహార్‌లోని పాట్నాలో ఐఐటీ సీటును సాధించింది. నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన కొర్సా లక్ష్మి చదువు పట్ల తనకున్న నిబద్ధత ఫలితంగా ఎస్ఎస్‌సీలోని 10/10 జీపీఏను సాధించడం గర్వకారణమని, 2021 -2023 విద్యాసంవత్సరంలో ఇంటర్‌మీడియట్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించిందని, భద్రాచలం ట్రైబల్ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నైపుణ్యం కలిగిన బోధకుల మార్గదర్శకంలో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షల్లో అహర్నిశలు కష్టపడి చదివి 1371వ ర్యాంకు సాధించడం, తద్వారా పాట్నా ఐఐటీలో బి.టెక్ సీటు సంపాదించడం తెలుగు బిడ్డగా మనందరికి గర్వకారణమని హర్యానా గవర్నర్ కొనియాడారు. హర్యానా రాజ్‌భవన్‌కు వచ్చి ఆతిథ్యం స్వీకరించాలని, భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని కొర్సా లక్ష్మికు గవర్నర్ దత్తాత్రేయ భరోసా కల్పించారు. ఏజెన్సీలో నిరుపేద కుటుంబంలో జన్మించిన లక్ష్మి తండ్రి గ్రామగ్రామాలు తిరుగుతూ ఐస్ క్రీమ్‌లు విక్రయించి కుటుంబాన్ని పోషించేవాడని, లక్ష్మి తల్లి ఇంటి పనులు చూసుకుంటూ తమకు చదువు రాకపోయినా కష్టపడి లక్ష్మిని చదివించారని భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉన్నత విద్యాసంస్థలో సీటు సంపాదించిన లక్ష్మితల్లిదండ్రుల కళలను నిజం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా దత్తాత్రేయ పేర్కొన్నారు.

## శ్రీగాయత్రి దేవాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం శిల్పినగర్‌లోని శ్రీగాయత్రి దేవాలయంలో సర్వదేవతా సన్నిధానంలో శ్రావణమాస తొలి శుక్రవారం పురస్కరించుకుని శ్రీగాయత్రి మాత, శ్రీమహాలక్ష్మీదేవి, శ్రీజ్ఞానసరస్వతి దేవి, మూల మూర్తులకు విశేష పంచామృతాభిషేకం, వివిధ ఫలరసములతో, పసుపు కుంకుమలతో అమ్మవారికి ఆల య అర్చకులు అభిషేకం నిర్వహించారు. అభిషేక అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో రాహూకాల మహాశక్తి దీపారాధనలు చేసి అమ్మవారికి అష్టోత్తరశత కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ శ్రావ ణమాసంలో శ్రావణ మంగళవారములు, శుక్రవారం అభిషేకములు, సామూహిక వరలక్ష్మి వ్రతములు, కుంకుమార్చనలు, వైభవంగా నిర్వహి ంచనున్నామని ఆలయ అర్చక పురోహితులు విశ్వతేజ శర్మ తెలియజేశారు.

## గురుకులానికి రూ.2లక్షలు విరాళం అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న స్థానిక బాలికల గురుకుల పాఠశాలకు తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్, మాజీ తానా అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జయశేఖర్ బృందం స్థానిక గురుకుల పాఠశాలలో అంతా తిరిగి అక్కడ ఉన్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకుల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మికి రూ.2లక్షల చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాలా మంచి మనసుతో రూ.2లక్షలు గురుకులానికి సహాయం చేసిన తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ తాళ్లూరి జయశేఖర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని, చావా లక్ష్మీనారాయణ, శ్యామ్, పుష్కరరావు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కి ఘన నివాళులు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన సంక్షేమ శాఖ ఖమ్మం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యతిధులుగా ఖమ్మం నగరమేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ మార్కెట్ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 400 ఏళ్ల క్రితం వెనుకబడిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆనాటి వీరుల పోరాట స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జరపడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి, గౌడ్ సంఘం నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, లింగయ్య గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ నగర అధ్యక్షులు మేకల సుగుణరావు, తోడేటి లింగరాజు, బ్రహ్మయ్య, నగర ప్రచార కార్యదర్శి ఎంబీసీ అధ్యక్షురాలు షకీనా, బీసీ నాయకులు పిండిప్రోలు రామ్మూర్తి, రమణ యాదవ్, గౌడ సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ డైరెక్టర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని తూరుబాక గ్రామంలో తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లి వెంకటరావును పలువురు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకుడు బోదెబోయిన బుచ్చయ్య, భద్రాచలం పార్టీ అధ్యక్షులు అరికెల్లా తిరుపతిరావు, వెంకటాపురం మండల అధ్యక్షులు గంపా రాంబాబు, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మిలు బొల్లి వెంకటరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, జానిపాషా, సర్పంచ్‌లు భూక్యాచందు, సరియం సీతారాం, దామెర్ల శ్రీనివాసరావు, బొల్లి శేఖర్, మోతుకూరి శ్రీకాంత్, కుమ్మరికుంట్ల సూర్య, బానోత్ నగేష్, తదితరులు ఉన్నారు.

## -దుమ్ముగూడెం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి కాలుకు శస్త్ర చికిత్స అనంతరం సీతారాంపురం గ్రామంలో తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా .. దుమ్ముగూడెం మండలం తూరుబాక బండారిగూడెం సింగవరం గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు భూక్యా చందు, కాటిబోయిన వెంకటేశ్వర్లు, సోడి కొండయ్య, పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించారు. త్వరగా కోలుకుని పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొల్లి శేఖర్, కుమ్మరికుంట్ల సూర్య, భూక్యా లక్ష్మణ్, బానోత్ నాగేష్, చిట్టిమల్ల వెంకటేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్‌లోని అభివృద్ధి పనులను పరిశీలించిన నగర మేయర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ ముస్తఫా నగర్ ఏకలవ్య నగర్ నందు జరుగుతున్నటువంటి సిసి డ్రైన్ అభివృద్ధి పనులను గురువారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు చిట్టింశెట్టి పరమేశ్వరావు, సెక్రటరీ రెడ్డిబోయిన అంజయ్య, జాటండి, రామ్మూర్తి, తెనాలి, వీరబాబు, నాగులపల్లి రంగయ్య, వేముల శ్రీను, చందు, కిలారు, అశోక్‌రెడ్డి, వీరస్వామి, బండారు అశోక్, ఏఈ సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పవన్, జవాన్, నాగరాజు తదితురులు పాల్గొన్నారు.

## చిన్నకమలాపురంలో ఉచిత వైద్యశిబిరం

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -డా.పుల్లారెడ్డి**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో చిన్న కమలాపురం గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ .. జ్వరం వచ్చినట్లు అయితే సమీప పీహెచ్‌సీలకు వెళ్ళాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం లచ్చిగూడెం గ్రామంలో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్ (సబ్‌సెంటర్)ను సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఎల్‌సీడీసీ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో ముత్యాలమ్మ దేవాలయంలో ప్రతిష్టాపన పూజలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ ప్రతిష్టాపన ప్రారంభ పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు సురేష్ శర్మ, రాఘవశర్మ, దామేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, సకల దేవత, భద్రమండలి, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్టాపన, కలశ ప్రతిష్టాపన, శ్రీముత్యాలమ్మ, పోతురాజు శిలవిగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.






## 108 రకాల చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**-కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
గుట్లల బజార్ శ్రీ కన్యాక పరమేశ్వరి దేవాలయంలో నిజ తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా పంచ అమృతంతో అభిషేకం తదుపరి 108 రకాల చీరలతో అమ్మవారిని అలంకరించారు. విశేష అలంకరణతో వచ్చిన భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. అనంతరం ప్రతి శుక్రవారం అలాగే ఈ శుక్రవారం కూడా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, దేవత అనిల్‌కుమార్, కొత్తమాసు హేమ సుందర్‌రావు, చెరుకూరి శ్రీను, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంతో పాటు అందరిని రెగ్యులర్ చేయాలి

**-ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎంతోపాటు, ఈసీ, అర్బన్ ఆర్బిఎస్‌కే, 104 అందరిని ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంతోపాటు ఇతరులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి కార్పెంటర్ యూనియన్ ఆర్థిక సహాయం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నివాసముంటున్న రాగోలు రమణచారి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం శ్రీవెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ తరుపున భౌతికకాయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మృతుడు కుటుంబసభ్యులకు దహన సంస్కరాల నిమిత్తం రూ.5వేలను యూనియన్ ఆధ్వర్యంలో అనుగోజు శ్రీను ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు ఏ.మధుసూదనాచారి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పారి రాము, ఇలా సత్యనారాయణ, కడర్ల రాము, కమిటీ సభ్యులు తాళ్ళ బత్తుల అనిల్‌కుమార్, ఎస్కె షరీష్ పాల్గొన్నారు.




## ప్రైవేటు కన్వయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**- మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు డ్రైవర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటూ జీఎం ఇ.కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, వి.రామనర్సయ్య, సురేందర్, యోహాన్, అన్వర్‌ఖాన్, సత్యనారాయణ, వి.రాము తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నగౌడ్ శోభాయాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :*



మణుగూరు మండల కేంద్రంలో శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ జయంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున గౌడసంఘం నాయకులు మహిళలు తరలివచ్చి సురక్షాబస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు యాత్ర నిర్వహించారు. గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా ఉండాలి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ప్రతిరోజు చేస్తున్న పనులను ఫోటోలతో సహా పంపించాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని భద్రాచలం డివిజన్ ఆర్డీవో మంగీలాల్ అన్నారు.ఎంపీడీవో కార్యాలయాన్ని.శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు.కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించి, గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేయాలని సూచించారు.

# ఐటీఐ 3వ విడత ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలి

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :*

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 3వ విడత ప్రవేశాల కోసం ఈనెల 30లోగా ధరఖాస్తు చేసుకోవాలని మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్, సివిల్, డీజిల్‌మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(కోప)లలో ఖాళీలు ఉన్నట్లు భర్తీ కోసం అర్హత, ఆసక్తి కల్గిన విద్యార్థులు ఈ నెల 30లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో ధరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ



అవకాశాన్ని విద్యార్థులు సద్వని యోగం చేసుకోవాలన్నారు. ఇటీవల సప్లిమెంటరీలో 10వ తరగతి పాసైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 9 4 4 0 2 0 6 9 9 0 నెంబరుకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

## గోపీకి కన్నీటి వీడ్కోలు

**- భారీగా తరలివచ్చి నివాళులర్పించిన సీపీఐ, ఏఐటీయూసీ శ్రేణులు**

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



బొగ్గుగని కారఖ్మిక మాజీ నేత, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ కేంద్ర కమిటీ ప్రరధాన కార్యదర్శి, యూనియన్ కొమరయ్య కుమారుడు మనుబోతుల గోవర్ధన్ అలియాస్ గోపి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం జరిగింది. పట్టణంలోని రైటర్‌బస్తీలో ఉన్న ఆయన మృతదేహాన్ని సీపీఐ, ఏఐటీయూసీ శ్రేణులు సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు గోపీ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో నేతలు పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో వాసిరెడ్డి సీతారామయ్య, మిర్యాల రంగయ్య, రాజకుమార్, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జున్‌రావు, గనిగళ్ల వీరస్వామి, వంగా వెంకట్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్‌లు ఉన్నారు.

## గోవర్ధన్ మృతికి టీబీజీకేఎస్ నాయకుల నివాళి

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



ఏఐటీయూసీ అగ్రశ్రేణి నాయకుడు, యూనియన్ కొమరయ్య కుమారుడు మనుబోతుల గోవర్ధన్ (58) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సింగరేని ప్రధాన ఆస్పత్రిలో మృతి చెందారు. పట్టణంలోని రైటర్‌బస్తీలో ఉన్న ఆయన స్వగృహంలో ఉంచిన మృతదేహాన్ని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, టీబీజీకేఎస్ శ్రేణులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీబీజీకేఎస్ నాయకులు కూసన వీరభద్రం, గౌస్, కనుకుంట్ల శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, మోహన్, సీతారాం, ఓం వాసు, మైనుద్దీన్, రఫీ, నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రైతులకు టేకు స్టంప్స్ పంపిణీ

*కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బోదకాళ్ళ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా శుక్రవారం మందులు వేసుకోన్నారు.అనంతరం 100రోజుల పనిని పరిశీలన చేశారు.రైతులకు టేకు స్టంప్స్ పంపిణీ చేశారు. అనంతరం ప్రకృతి వనానికి 3ఎకరముల స్దలంను చదును చేశారు. ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి,పంచాయితీ సెక్రటరీ బి.రవికుమార్ కూలీలు పాల్గొన్నారు.

## రైల్వే బాధితులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను ఇస్తాం: ఎమ్మెల్యే

*కొత్తగూడెం, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



గతంలో కొత్తగూడెం రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు త్వరలోనే హెడానడఫీస్ పరిసరాల్లో స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో బాధితులతో ఆయన మాట్లాడారు. తాను మాటిస్తే అది రామబాణం లాంటిదని, పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాచైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి: ఎడవల్లి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:*



ప్రజాచైతన్య భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు., ఈ నెల 23వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో భారీ బహిరంగ సభజరగనుందని చెప్పారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, ఏఐసీసీ నుంచి నాయకులు పాల్గొంటారని, 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ సభ ఉంటుందని, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పట్టణ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, చారీ, శనగ లక్ష్మణ్, ఫక్రొద్దిన్‌లు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి**

కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త: కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 1.30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మండల స్థాయి అధికారులంతా సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలని కోరారు.హాజరు కాని వారిపై క్రమశిక్షణపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించడం జరుగుతుందన్నారు.అదే విధంగా ప్రగతి నివేదికలను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు,కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మానుకోట కాంగ్రెస్‌పార్టీ టికెట్ కోసంమురళీనాయక్ దరఖాస్తు



*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికోట్ కోసం శుక్రవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ ధరఖాస్తు అందజేశాడు. శ్రావణ శుక్రవారం మంచిరోజు కావడంతో ధరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా జిల్లాలో పార్టీకోసం ఆహర్నిశలు కృషిచేస్తున్నానని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏ పిలుపు ఇచ్చినా అది విజయవంతం అయ్యేలా నియోజకవర్గంలో తనవంతు కృషిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్‌పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నానని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం కోసం అందరితో కలసి శాయశక్తులు కృషి చేస్తున్నానని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల అభిష్టం మేరకే నేను మానుకోట అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటి అయిన మొదటి సారి మున్సిపల్ చైర్మన్‌గా నా సతీమణి భూక్య ఉమమురళీనాయక్ విధులు నిర్వహించి మానుకోటను అనేక రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి అన్ని హంగులతో రూపుదిద్దుకుందంటే ఆ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఆనాడు మేము చేసిన అభివృద్ధికి ప్రజలు మాకు మద్దతు నిలిచారన్నారు. కాంగ్రెస్‌పార్టీతో మా కుటుంబానికి గత 50సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. మా తండ్రి ఆనాడు జెడ్పిటిసిగా పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు పోందారన్నారు. ఆనాడు చేసిన సేవలతో నేడు మా కుటుంబానికి ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలు తెలుసుకొని వారికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నానని తెలిపారు. ఏఐసిసి అధ్యక్షుడు, పిసిసి అధ్యక్షుడిల ఆశీస్సులు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో దేవుని కృపతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజవకర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా పార్టీ డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, రమేష్‌చందర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, ఉమామురళీనాయక్, ఫరుక్‌ఖాన్, నాయకులు తదితరులు ఉన్నారు.

-----

## ఘనంగా సర్దార్‌పాపన్న జయంతి



*మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్) అగస్టు 18 ప్రభాతవార్త:*

గౌడసంఘం అద్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని గౌడ కమ్యూనిటిహాల్‌లో బహుజన నాయకుడు సర్దార్‌పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహంచి పాపన్న చిత్రపట్టంకు పూలమాలలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లెసత్యయ్య, పంజాల మదు, చీకటిరమేష్, మండ కుమారస్వామి, పంజాల శ్రీనివాస్, వెలిశాల కుమారస్వామి, పల్లెసురేందర్, సుదగాని రవి, వడ్లకొండ బోసు, దేశగాని రమేష్, మడత వీరస్వామి, అగపాటి శ్రీనివాస్, పల్లె సందీప్‌గౌడ్, కాంచని శంకర్, పల్లె మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మోకుదెబ్బ జిల్లా అధికార ప్రతినిధిగా వీరభద్రంగౌడ్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు18, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా మోకుదెబ్బ అధికార ప్రతినిధిగా లింగాల వీరభద్రం నియామకం అయ్యాడు. సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుడిగే వీరభద్రసేనగౌడ్‌లు శుక్రవారం నియామకం చేపట్టారు. వీరభద్రం గౌడ్ మాట్లాడుతూ.. గౌడహక్కుల కొసం నిరంతరం కృషిచేస్తానని, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మద్యల శ్రీనివాస్‌గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షుడు బుర్ర రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం సమ్మయ్యగౌడ్, తండా వినోద్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట మండల ఎస్టిసెల్ అధ్యక్షునిగా నారాయణ

*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*



మహబూబాబాద్ మండల ఎస్టిసెల్ అధ్యక్షునిగా కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికోసం, గెలుపుకై నిరంతరం శ్రమిస్తున్న గడ్డిగూడెం తండాకు చెందిన ధరావత్ నారాయణను శుక్రవారం ఎన్నుకున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ తెలిపాడు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. పార్టీ బలోపెతనాకి మరింత కృషిచేస్తానని తెలిపాడు. నా నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత బట్టి విక్రమార్క, జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా ఎస్టిసెల్ చైర్మన్ బొడ రవినాయక్, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాటి చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలి



*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమరం నాటి పోరాటాలను నేటి తరాలకు వారికి తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి అన్నారు. మేరా మిట్టి–మేరా దేశ్ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులైన రాపర్తి యాదగిరితోపాటు ధర్మారపు పాపమ్మ, చిదిరాల కళావతిలను శుక్రవారం నాయకులతో కలసి సన్మానించారు. నాటి పోరాటంలో ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. వారు స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాల ప్రతిఫలంగానే నేడు మనం సుఖశాంతులతో జీవించగలు గుతున్నామని అన్నారు. అట్టి అమరవీరుల ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్, డిఈ ఉపేందర్, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, శానిటైజింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, సిబ్బంది సింగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి తహశీల్దారుగా సునిల్‌కుమార్

*కురవి, ఆగస్టు18, ప్రభాతవార్త*



కురవి ˊహశీల్దారుగా ఉప్పల సునిల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గత కొన్నిరోజులుగా ఇంచార్జ్ తహశీల్దారుగా రఫియుద్దిన్ నుండి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలందరికి అందుబాటులోఉంటూ విదులు నిర్వహిస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది సకాలంలో కార్యాలయానికి చేరుకొని విదులు నిర్వహించాలన్నారు. మండలంలో భూ సమస్యలు ఉన్న రైతులు ఎవరైనా ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చున్నారు. మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానన్నారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్ సెంటర్ దరఖాస్తుదారులు అభ్యంతరాలు తెలపాలి

*మహబూబాబాద్, ఆగస్టు18, ప్రభాతవార్త*

జిల్లా మహిళ శిశుసంక్షేమ, వయెవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాను జిల్లా సంక్షేమ కార్యాలయంలో నోటీసు బోర్డులో పెట్టడం జరుగుతుందని అభ్యంతరాలు ఉన్నవారు తెలుపాలని జిల్లా సంక్షేమ అధికారి హైమావతి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణయే లక్ష్యం

*గార్ల, ఆగష్టు18 ప్రభాతవార్త:*

ఉపాద్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల పరిరక్షణయే లక్ష్యంగా టిఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్ అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ముల్కనూరు, సీతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి, తదితర పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఉపాద్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, పిఆర్సి నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని, సిపిఎస్ విధానం రద్దు, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని సమస్యల పరిష్కరించేంత వరకు దశలవారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో మాచర్ల సుందర్‌కుమార్, భాస్కర్‌రావు, షరీఫ్, మురళి, సుబ్బారావు,, కార్యదర్శులు సుశీల, స్వర్ణకుమారి, తదితరులున్నారు.


## ఘనంగా నెహ్రూవిగ్రహ పున:ప్రతిష్ట భూమిపూజ

*గార్ల, ఆగష్టు18 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో పండింట్ జవహార్‌లాల్ నెహ్రు విగ్రహ పున:ప్రతిష్ట భూమిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సీనియర్ నాయకులు గుండా వెంకటరెడ్డి, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత శంషాద్‌బేగం భూమిపూజలో పాల్గొన్నారు. నేషనల్ రెడిమెడ్ డ్రెస్ షాపు, మెడికల్ షాపు ప్రొపరేటర్ బాణోత్ హతిరాం 25వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. స్వచ్చందంగా హతిరాంనుసన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, కందునూరి శ్రీనివాస్, కందునూరి ఈశ్వరలింగం, గిరిప్రసాద్, సక్రు, కృష్ణారెడ్డి, గిన్నారపు మురళి తారకరామారావు, భూక్య నాగేశ్వరావు, బాపనపల్లి సుందర్, దీకొండరాము, కోలకుమార్, జెన్న య్య, గాజుల కృష్ణ, గుగులోత్ హరి, రాములునాయక్, పృద్వినాయక్, మెరుగు వినోద, కాసింబి, వెంకటేశ్వర్లు, భిక్షపతి, తదితరులున్నారు.

## సెల్‌ఫొన్ పోయిందని అధైర్యపడొద్దు

*మరిపెడ, ఆగస్టు18, ప్రభాతవార్త*



ఇక నుండి సెల్‌ఫొన్ పోయిందని వినియోగదారులు ఎవరుకూడా అధైర్యపడొద్దని సిఐ రాజు అన్నారు. శుక్రవారం మరిపెడ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తాజాగా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటి రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేస్తే ఫొన్ ఎక్కడుందో తెలుసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. సిఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్‌ఫొన్‌పోయిన వ్యక్తి సంబందిత పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని తెలిపారు. నేటి కాలంలో సైబర్‌నేరాలు అధిక మవుతున్నందున ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఎస్సైలు పవన్‌కుమార్, ఎన్.జీనత్ తదితరులు ఉన్నారు.

## ఆదర్శమూర్తి సర్వాయి పాపన్న



*మరిపెడ, ఆగస్టు18, ప్రభాతవార్త*

నేటి యువతీ యువకులకు ఆదర్శమూర్తిగా పేరోందిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని బిజెప్పి జిల్లా అధ్యక్షుడు తేజావత్ అబినాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పాలనకు చరమగీతం పాడిన ధీరుడు సర్వాయిపాపన్న అని కొనియాడారు. 300సంవత్సరాల క్రితం మొగల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజనుల వర్గాల శ్రేయస్సు కొరకు తన ప్రాణాన్ని పణంగా పెట్టిన మహావీరుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవిత, అఖిల్, జానీ, వీరన్న, పాపులు, మురళి, గవాస్కర్, వినోద, సాదిక్ పాల్గొన్నారు.

## రామాలయానికి భూపాల్‌నాయక్ విరాళం



*కురవి, ఆగస్టు18, ప్రభాతవార్త*

మండలంలోని తట్టుపల్లి గ్రామంలో రామాలయం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో కిసాన్ పరివార్ అధినేత భూపాల్‌నాయక్ రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ బాధ్యులు, గ్రామస్థులు భూపాల్‌నాయక్ సేవానిరతిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు నియోజకవర్గంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపిపి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానంకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరక్షరాస్యత గల ప్రతీ ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఓపెన్ స్కూల్ విద్యా విధానంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే 2023-24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని కావున బడి మధ్యలో మానివేసిన 14 సంవత్సరాలు నిండిన వారు 10వ తరగతిలో, 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్ చదివేందుకు సువర్ణావకాశం అని అన్నారు. సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయని, వృత్తి విద్య ఒక సబ్జెక్ట్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు, మండల కోఆర్డినేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు పాపన్నగౌడ్



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలను స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రానికి నివాళి అర్పించారు. అనంతరం స్థానిక అమ్మసేవా సదనంలో గల వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. బహుజన రాజ్యం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి పాటుపడుతూ తన జీవితాన్ని ప్రజలకోసమే అంకితమిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఆరేపల్లి సాంబశివరావు, గీత కార్మిక సంఘం అధ్యక్షులు తాళం సూరిబాబు, మైనం రామకృష్ణ, వేముల భగవన్నారాయణ, ఆరేపల్లి వెంకటేష్ గౌడ్, గోవింద్, ప్రతాప్, తాళం ధర్మ, నాగరాజు, నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన ప్రజల ఆశా జ్యోతి పాపన్న గౌడ్

**కామేపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన ప్రజల ఆశా జ్యోతి అని మండల గౌడ సంఘం అధ్యక్షులు ముత్యం రామకృష్ణ అన్నారు. మండల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ .ప్రజల పక్షాన పోరాడి గోల్కొండ కోటను పరిపాలించిన మహనీయుడు పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనతి కాలంలోనే పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేస్తాం అన్నారు. గౌడ్ కులస్తులకు ఏజన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనాదిగా ఏజన్సీ ప్రాంతంలో తరతరాలుగా గౌడ కులవృత్తి , కల్లుగీతను నమ్ముకుని బతుకుతున్న కార్మికులకు ప్రభుత్వ పథకాలు ఎందుకు అందడంలేదన్నారుజ ప్రతి నియోజకవర్గానికి సుమారు 25,000ఓటింగ్ ఉన్న గౌడ కులస్తులపై ఇంత వివక్ష చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం నాయకులు గాదె వెంకటనారాయణ, మట్ట ఉప్పలయ్య, నాగయ్య, కృష్ణ,గండు సాగర్,కేసగాని గోవర్ధన్, బండి నర్సింహారావు, శెట్టి సంతోష్‌రావు, గాడిపల్లి సత్యనారాయణ,బొంగాని కృష్ణ, దొడ్డ మల్లేష్, బొమ్మగాని శ్రీను, మేకపోతుల రామ్మూర్తి, మారగాని నాగేశ్వరరావు, నల్లమాస రమేష్,బండం శ్రీను పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యం రామకృష్ణను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## పఠనా సామర్థ్యాన్ని పరిశీలించిన ఎసిఎంఓ రమణయ్య



**దమ్మపేట, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పఠనా సామర్థ్యాలను భద్రాచలం ఐటిడిఏ ఎసిఎంఓ రమణయ్య పరిశీలించారు. శుక్రవారం పాఠశాలను జిసిడిఓ అలివేలు మంగతాయారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క పఠనా సామర్థ్యాన్ని పరిశీలించి పఠనాభివృద్ధికి ఎసిఎంఓ పలు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్నభోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రతగా ఉండాలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, వార్డెన్ సౌజన్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కాంతమ్మ, రమణ, శ్యామల, వెంకట రమణ, వీరభద్రం, కృష్ణ ప్రసాద్, అనూష, నాగేంద్రమ్మ, రత్న, శ్రీను, వాణిలత, గోపాలరావు, రజని, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ రికార్డుల పరిశీలన



**దమ్మపేట, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఓపెన్ స్కూల్ రికార్డులను తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు శుక్రవారం సందర్శించారు. ముందుగా దమ్మపేట ఎంపిడిఓ, తహశీల్దార్, ఐకెపి, వైద్యశాల కార్యాలయాలకు వెళ్ళి ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల పరిధిలో ఉండేటటువంటి ఆశా కార్యకర్తల, అంగన్‌వాడీ ఉద్యోగులు, గ్రామ దీపికలు, విఆర్ఎలు మొదలగు ఉద్యోగులు అందరూ 10వ తరగతిలో చేరే విధంగా తగిన సూచనలు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఓపెన్‌గా 10వ తరగతి, ఇంటర్‌లో చేరడానికి ఈనెల 31వరకూ అవకాశం ఉందని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేశ్వరావు, పాఠశాల హెచ్ఎం మస్తాన్ అలీ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ద్వారా వృద్ధాశ్రమంలో అన్నదానం



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అమ్మ సేవా సదనం వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ కొఠారు చలపతిరావు సోదరుడు కొఠారు పవన్ కుమార్ తండ్రి గోపాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో గల వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి పెట్టారు. ఈ కార్యక్రమంలో కొఠారు చలపతిరావు, కోటగిరి మోహన్‌రావు, యుఎస్ ప్రకాషరావు, కంచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ స్కూల్‌ను వినియోగించుకోవాలి



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
డోర్ టు స్టెప్ ద్వారా తెలంగాణా సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నిర్వహిసున్న 10వ తరగతి, ఇంటర్ విద్యను అందరూ వినియోగించుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. సార్వత్రిక విద్యాపీఠం కోర్సుల వివరాలను తెలయచేసే గోడపత్రికలను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించి కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు సార్వత్రిక విద్యను గురించి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, ఎఐ కోఆర్డినేటర్ నర్సింహారావు, సహాయ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



**దమ్మపేట, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం దమ్మపేటలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాణసంచా కాల్చారు. అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ జీవిత చరిత్రను ప్రఖ్యాత కేంబ్రిడ్జి యూనివర్సిటీ అధ్యయనం చేసి పుస్తకంగా ముద్రించిందని, నేటికి లండన్ మ్యూజియంలో పాపన్నగౌడ్ విగ్రహం ఉందంటే ఆయన చేసిన మంచి పనులే అని అన్నారు. ఆనాడు బడుగు వర్గాల ప్రజలను పీడిస్తున్న భూ స్వాములను, దొరలను, పట్వారీలను, మొఘల్ సామ్రాజ్య చక్రవర్తుల సైనికులను అంతమొందించిన వీరుడు ఆయన అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మిడతా లక్ష్మినారాయణ, పానుగంటి సత్యం, యార్లగడ్డ భాస్కరరావు, పానుగంటి సుబ్బారావు, రామారావు, మహాలక్ష్మయ్య, యార్లగడ్డ బాబు, నాయుడు వీరాస్వామి, యార్లగడ్డ సూరి, ఏసుపాదం, చిలకబత్తుల లక్ష్మణరావు, మిడత శ్రీను, వీరంకి రమణ, భార్గవ్, రామేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**
నేడు అనగా 19వ తేదీ శనివారం అశ్వారావుపేట మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎడిఇ వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వారావుపేట, నారంవారిగూడెం 33/11కెవి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపధ్యంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకూ సబ్‌స్టేషన్‌ల పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వినియోగదారులు గమనించాలని కోరారు.

# ఏజన్సీ మండలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష

-రోళ్ళపాడు ప్రాజెక్టును విస్మరిస్తే నోరువిప్పని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు-రైతు సంఘాల పోరాట స్ఫూర్తితో నీళ్ళ సాధనకు పోరాడుదాం...

**కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

ఏజన్సీ మండలాలపై టీఆర్ఎస్ ప్రభుత్వం చూపెడుతున్న వివక్షత ఫలితంగానే టీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు నోరు విప్పడం లేదని రైతు సంఘాల పోరాట స్ఫూర్తితోనే నీళ్ళ సాధనకు పోరాటం చేయాలని అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం రోళ్ళపాడు సాదన సదస్సు మండల సీపీఐ కార్యదర్శి బొడ్ల రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నేతలు సీతారామయ్య వెంకటేశ్వర్లుతో పాటు పలువురు మాట్లాడుతూ... 2016 ఫిబ్రవరి 16న రోళ్ళపాడు చెరువువద్ద శిలాఫలకం వేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందిస్తామని, జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఏడున్నర సంవత్సరాలు గడిచినా ఏ మాత్రం పనులు చేయకుండా ఏజన్సీ మండలాలకు సాగునీరు అందించే రోళ్ళపాడును పక్కన పెట్టి మైదాన ప్రాంతాల ద్వారా ఆంధ్ర ప్రాంతానికి నీళ్ళు తరలించే బీఆర్ఎస్ ప్రభుత్వ కుట్రకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం జరగాలని వారు పిలుపునిచ్చారు. 2016లో రూ. 13వేల కోట్లలతో సీతారాం ప్రాజెక్ట నిర్మాణాన్ని చేపట్టేందుకు డిజైన్ చేయబడిందని డిపిఆర్ నివేదిక ప్రకారం రోళ్ళపాడు నుండి కారేపల్లి, డోర్నకల్, బయ్యారం, గార్ల మండలాల మీదుగా పాలేరుకు సాగునీరు అందించేందుకు చేసిన డిజైన్‌ను విస్మరించి రోళ్ళపాడు పనులు ప్రారంభించకుండా మైదాన ప్రాంతం ద్వారా నీళ్లని తరలించటం దుర్మార్గమైందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట ద్వారా 674000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టులో పనులు మొదలు పెట్టకుండా ఏజన్సీ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. రోళ్ళపాడు ప్రాజెక్ట శిలాఫలకం వేసిన రోజే భక్త దామదాసు ప్రాజెక్టుకు శిలాఫలకం వేశారన్నారు. ఏజన్సీ మండలాలకు సీతారామ సాగర్ సాగునీరు మొదటి ప్రాధాన్యతలో అందించేందుకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంధా డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గుగులోత్ తేజ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్‌వి రాకేష్, మండల నాయకులు స్వర్ణపాక లక్ష్మీనరసి, భాస్కర్ , వడ్డే వెంకటేశ్వర్లు, వేముల వీరన్న, ధారావత్ సక్రు, సత్తిరెడ్డి, పాయం లక్ష్మీనారాయణ, రావుల నాగేశ్వరరావు, కొయ్యల శ్రీను, చల్ల రాజు, బీమిరెడ్డి రాము, తాటి పాపారావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో 5కే రన్-ఎన్నికల యాప్ డౌన్‌లోడ్‌పై అవగాహన

**వైరా,ఆగస్ట్18,ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా ఎన్నికల అవగాహనలో భాగంగా శనివారం వైరాలో 5కే రన్ కార్యక్రమాన్ని ఉదయం 6గంటలకు వైరా రింగు రోడ్డు వద్ద ప్రారంభించడం జరుగుతుందని జేసి మధుసూదన్‌నాయక్ అన్నారు. శుక్రవారం వైరాలో తహశీల్దార్ కార్యాలయం నందు ఏసిపి రెహమాన్‌తో కలిసి జేసి మధుసూదన్‌నాయక్ అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలని నేపదనయంలో వైరా నియోజకవర్గంలో 2500 మందితో 5కే రన్





ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా అక్కడున్న ప్రతిఒక్కరికి ఎలక్షన్ కమీషన్ రూపొందించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, యువత ప్రతిఒక్కరూ పాల్గొని 5కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నునావత్ సాగర్, వైరా ఎస్సై మేడా ప్రసాద్, కొణిజర్ల ఎస్సై శంకరయ్యతో పాటు ఏన్కూరు, జూలురుపాడు ఎస్సైలు, వైరా డిటి రాము, ఆర్ఐ మెచ్చా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కుంకుమ పూజలు



**వైరా,ఆగస్ట్18,ప్రభాతవార్త:**

వైరాలో వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు లయన్ సభ్యులు సాకేత్ కృష్ణ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా వాసవి కళ్యాణ మండపం నందు శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కుంకుమ పూజా కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళలు గౌరీదేవిని పూజించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూమాత కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రావణమాసంలో మహిళలకు గౌరీపూజ కార్యక్రమాన్ని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పూజా కార్యక్రమానికి పెదనద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల వాసు, వజినేపల్లి చక్రవరినత, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్‌తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## నేడు కొత్తలింగాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తలింగాల టౌన్ ఫీడర్, గోవింద్రాల ఫీడర్, పండితాపురం ఫీడర్, పాతలింగాల ఫీడర్‌లకు కొత్తలింగాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు శనివారం కరెంటు నిలుపుదల చేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామని రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## వీఆర్‌ఏలను గవర్నమెంట్‌లో విలీన ప్రక్రియ

**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

వీఆర్‌ఏలను గవర్నమెంట్‌లో విలీనం చేసిన ప్రక్రియలో 60మందిని మిషన్ భగీరథ విభాగంలో హెల్పర్లుగా నియమించారు. శుక్రవారం మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం వద్ద శిక్షణ నిర్వహించారు. మిషన్ భగీరథలో సర్వీస్ రూల్స్, పథకం వివరాలు, బాధ్యతలు, వారికి వివరించారు. కొణిజర్లలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో మిషన్ భగీరథ సీఈ వి.శ్రీనివాస్, ఎస్ఇ ఈ.సదాశివకుమార్, ఈఈ ఇంట్రా పుష్పలత, ఈఈ గ్రిడ్ వాణిశ్రీ, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కలిసిన శ్రీనుయాదవ్

**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ కేంద్ర మంత్రి,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి మొట్టమొదటి సారిగా ఖమ్మం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 2వ,విడత గొర్రెల పంపిణీ, బీసీ బంధు, పోడు భూమి సర్వే తదితర సమస్యలను మంత్రికి విన్నవించారు. అర్హులైన అన్ని కులాల వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... త్వరలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈనెల 27వ,తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ కొరకు సన్నాహక సమావేశం జరగనుందని తెలిపారు. అదే విధంగా మంత్రి కిషన్‌రెడ్డిని మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు,రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్,జర్పుల కృష్ణ తదితరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




## గౌడ్ సంఘం టౌన్ అద్యక్షుడిగా పోలగాని

**కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**



కారేపల్లి గౌడ్ సంఘం టౌన్ అద్యక్షుడిగా పోలగాని శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కారేపల్లి లో శుక్రవారం స్దానిక గౌడ్ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కారేపల్లి కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా తాళ్ళ శ్రీను, కార్యదర్శులు గడ్డమీది రామారావు, కేసగాని రామారావు, కోశాధికారి డొంకెన రవీంద్రగౌడ్, కమిటీ సభ్యులుగా కొనకళ్ళ శ్రీకాంత్, పానుగంటి ఉపేందర్ తాలూకు సారయ్య, గాదసుబ్బయ్య, తాళ్లూరు సారయ్య, నాగేశ్వరరావు, తాళ్ళూరి వినయ్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అధ్యక్షులుగా ఎన్నికైనా పొలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గౌడ్ కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాద్యతలు అప్పగించిన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి సమకూరేలా అందరి సహకారంతో పనిచేస్తామన్నారు.

## ఘనంగా జరిగిన సర్దార్ పాపన్నగౌడ్ జయంతి



**కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

కారేపల్లి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు శుక్రవారం కారేపల్లి గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో గౌడ్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. గౌడ్ సభ్యులు పెద్దమ్మ గడ్డ నుండి భారీ ప్రదర్శనతో బస్టాండ్ సెంటర్‌లోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి చేరుకొని జెండాను ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్బంగా గౌడ్ నేతలు మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు గౌడ్ కులస్తులకు తగు ప్రతినిధ్యం కల్పించానల్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలూరి చంద్రయ్య గౌడ కుల అద్యక్షులు పోలగాని శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులు సీమలదారి సత్యం గౌడ్, పాసిని నాగేశ్వరరావు, బొర్ల వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రచార కార్యదర్శి తోడేటి రమేష్‌గౌడ్, గడ్డమీది రామారావు, కొనగల శ్రీకాంత్, ఆరేళ్ళ నాగేశ్వరరావు, తాళ్ళూరి శంకర్‌గౌడ్, కేసగాని రామారావు, మామిళ్ళ శ్రీనివాసరావు గౌడ్, కుటుంబ సభ్యులందరూ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## సంత చైర్మన్‌కు సన్మానం



**కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

కారేపల్లిలో గల సంత వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడ్డగొడ ఐలయ్య పుట్టిన రోజు సందర్బంగా శుక్రవారం దంపతులకు స్వీట్ తినిపించి శాలువాతో సన్మానించి నూతన వస్త్రాలను మండల బీఆర్ఎస్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల మైనార్టీ అద్యక్షుడు షేక్ గౌస్‌పాషా, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, రెడ్డబోయిన జగ్గయ్య, అదేర్ల రాములు, యువజన నాయకులు బానోత్ కోటి, గుగులోత్ హారు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న డీజిల్, పెట్రోల్ దొంగలు

### - ఆపిన లారీ నుండి 250 లీటర్ల డీజిల్ చోరీ- లబోదిబోమంటున్న హర్యానా లారీ డ్రైవర్

*కల్లూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త*

స్థానిక జాతీయ ప్రధాన రహదారిపై మినీ స్టేడియం సమీపంలో గురువారం అర్ధరాత్రి లారీ ఆపి విశ్రాంతి తీసుకుంటున్న డ్రైవర్‌ను గమనించిన చీకటి దొంగలు డీజిల్ ట్యాంక్‌ను చాకచక్యంగా తెరిచి అందులో ఉన్న సుమారు 250 లీటర్ల డీజిల్‌ను దొంగలించుకుని వెళ్ళారు. ఈ విషయాన్ని ఉదయం గమనించిన హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ జమీల్‌హేమంత్ లబోదిబోమంటూ శుక్రవారం సాయంత్రం వరకు అదే స్థానంలో వేచి ఉన్నాడు. జరిగిన ఈ సంఘటనపై డ్రైవర్‌ను వివరణ కోరగా తాను చంద్రపూర్ నుంచి సిమెంట్ లోడు దిగుమతి చేసేందుకు సత్తుపల్లి వచ్చి సత్తుపల్లిలో సగం



లోడ్ దిగుమతి చేసుకుని కల్లూరులో దిగుమతి చేయాల్సి ఉండగా తెల్లవారే వరకు ఆగుదామని ఇక్కడ వేచి ఉన్నట్లు తెలిపాడు. రాత్రి ఒంటి గంట వరకు నేను మెళకువతోనే ఉన్నానని, ఆ తరువాత డీజిల్ దొంగలించుకు వెళ్ళారని పేర్కొన్నాడు. తాను ఎన్నో సంవత్సరాల నుండి లారీ డ్రైవర్‌గా వృత్తి కొనసాగిస్తున్నాని, ఈ విధమైన దోపిడి ఎక్కడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. చోరికి గురైన డీజిల్ విలువ సుమారు రూ. 24 వేలు ఉంటుందని తెలిపాడు. జరిగిన ఈ సంఘటనపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని పలువురు తెలపగా ఫిర్యాదు చేస్తానని అన్నాడు. కల్లూరులో ఇటీవల వాహనాల నుండి పెట్రోల్, డీజిల్ దొంగతనాలు విపరీతంగా పెరిగాయని, దొంగలు తమ ట్రెండ్ మార్చి లారీలను కూడా వదలకుండా చాకచక్యంగా డీజిల్ మాయం చేయటం పట్ల వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిఘా నేత్రం, పెట్రోలింగ్ వ్యవస్థ నిద్రపోవటంతో దొంగలు పెట్రేగ పోతున్నారంటూ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

### - సత్తుపల్లిలో రూ. 50 లక్షలతో గౌడ కులస్థులకు కమ్యూనిటీ హాలు -పాపన్నగౌడ్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే

*సత్తుపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో భాగంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన

కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్థుల గీత కార్మికుల వృత్తిని గుర్తించి ప్రభుత్వం రాజధానిలో నీరా కేఫ్‌లు ఏర్పాటు చేసి ఆ కులస్థులను గౌరవించిందని ఆయన అన్నారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా గౌడ కులస్థులకు వైన్ షాప్‌ల రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ట్యాంక్ బండపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నెలకొల్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో గౌడ కులస్థులకు రూ. 50 లక్షలతో నూతనంగా కమ్యూనిటీ హాలు నిర్మించనున్నట్లు





తెలిపారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కమ్యూనీటీ హాలు మంజూరు పత్రాన్ని గౌడ సంఘం నాయకులు, మాజీ ఎంపీపీ చింతలపాటి వెంకటేశ్వరరావుకు అందజేశారు. వరంగల్ జిల్లా కిలాస్‌పూర్ గ్రామంలో జన్మించిన సర్దాప్ సర్వాయి పాపన్న గౌడ్ కల్లుగీత కార్మికుడి నుండి ఆనాడు సమాజంలో నెలకొన్ని నిరంకుశ రాచరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డీసీసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, గౌడ సంఘం నాయకులు మాజీ ఎంపిపి చింతలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, డీసీసిబి డైరెక్టర్ మోదుగు పుల్లారావు, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరావు, గంగారం సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, గంగారం సొసైటీ అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అ ధ్యక్షులు మాదిరాజు వాసుదేవరావు, (వాసు), కౌన్సిలర్ మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, అంకం రాజు, గౌడ సంఘం నాయకులు ఈడా నాగేశ్వరరావు, ఈడా రాఘవరావు, సీహెచ్. రామకృష్ణ, పులిచర్ల రామకృష్ణ, సీహెచ్ మాధవ, మిద్దె రామకృష్ణ, ఈడా శ్రీనివాసరావు, మరీదు రాము, రేకల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్లను నిలిపివేసిన గ్రామస్థులు

### - సూపర్‌వైజర్ హామీతో ఆందోళన విరమణ

*తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలోకి పెద్ద పెద్ద టిప్పర్లతో రవాణ చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే రోడ్డుకి టిప్పర్ల ద్వారా మట్టి రవాణ చేస్తుండటంతో రోడ్డులు అధ్వాన్నస్థితికి చేరటంతో పెద్ద పెద్ద గుంతలు పడి, ఇబ్బందులకు గురవుతుండగా, గ్రామస్థులు



శుక్రవారం సాయంత్రం నిలిపివేయటంతో సూపర్‌వైజర్ అక్కడకు చేరుకుని శనివారం



ఉదయానికి గుంతలు పూడుస్తామని హామి ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


*తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త*

తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు విద్యుత్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

# సత్తుపల్లి వార్త



## కోతులు బాబోయ్... కోతులు



*కల్లూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త*

కల్లూరులో కోతుల మూక సంచారం ఎక్కువవటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కల్లూరులో గల కార్యాలయాల ఆవరణతో పాటు ఎంట్రెన్స్ గేట్ వద్ద కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తుడంటంతో కార్యాలయాలకు వచ్చి పోయేవారు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఏ వైపు నుంచి వచ్చి కోతులు మీద పడి కరుస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాలకు వచ్చే వృద్దులు, మహిళలు, పిల్లలు కోతుల మూకను చూసి బెంబేలెత్తిపోతున్నారు. సంబంధిత గ్రామపంచాయితీ అధికారులు స్పందించి కోతులను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం



*కల్లూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త*

పదవ తరగతి, ఇంటర్‌లో తనతో పాటు చదువుకున్న తోటి స్నేహితుడికి వాహన తనిఖీ అధికారి వెంకట పుల్లయ్య శుక్రవారం రూ. 35,000/-లు వితరణ చేశారు. ప్రపంచంలో ఎత్తైన ఐదో శిఖరం రష్యాలోని మౌంట్ యల్ బ్రోన్‌ను అధిరోహించేందుకు ఈ నెల 19న వెళుతున్న పెనుబల్లి మండలం, వియం. బంజర్ గ్రామనికి చెందిన తన స్నేహితుడు వర్మవల్ మోతికుమార్‌కు ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అమీరుద్దీన్, ఉస్మాన్‌బేగ్, గుమ్మా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న



*పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త*

తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎంపిపి లక్కినేని అలేఖ్య అన్నారు. పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చలమాల విఠల్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఎంపిపి అలేఖ్య సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాకముందు పోరాట యోధులను, మహానియులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. పాపన్నగౌడ్ పోరాట పటిమను, ఆదర్శాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని, రాజ్యాధికారమే ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిటిసి చీపు లక్ష్మీకాంతం, మండల గౌడ సంఘం అధ్యక్షుడు పంది వెంకటేశ్వర్లు, చలమాల విఠల్‌రావు, వి. రమేష్, వేముల నరసింహారావు, బొర్ర కోటేశ్వరరావు, గణేష్‌పాడు సర్పంచ్ చెన్నారావు, చౌడవరం సర్పంచ్ శంకర్, వంగా గిరిజ, దామోదర్, వేముల రవికుమార్, మల్లెల సతీష్, బండి వెంకటేశ్వర్లు, చీపు శ్రీను, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బెజవాడ కోటిస్వామి, పొట్లపల్లి నాగ ప్రసాద్, అనంత్, వినోద్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఏజెంట్‌గా వ్యవహరిస్తోన్న ఎంపిడివో

### -కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ధ్వజం

*నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎంపిడివో అధికార బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోన్నాడని కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎంపిడివో ఏకపక్షంగా వ్యవహరిస్తోన్నాడని ఆయన ఆరోపించారు. బిసి కుల వృత్తుల వారికి ఇచ్చే రుణాలు, లబ్దిదారుల ఎంపిక, పంపిణీ విషయాల సమాచారంను గ్రామ సర్పంచ్‌లకు తెలియచేయకుండా అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎంపిడివో ముందుగానే లబ్దిదారుల జాబితా అందచేసారని ఆయన విమర్శించారు. ఈ విషయంను ఎంపిడివోను అడిగితే నాకు ఏమి తెలియదని, అంతా ఎమ్మెల్యే చేసారని, మీరు వెళ్ళి ఎమ్మెల్యేను అడగమని చెప్పటంలో అర్ధం

ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా చెప్పడం సరియైన సమాధానం కాదు కదా అని ఎంపిడివోను అడిగితే ఇతర రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవవద్దని ఎమ్మెల్యే చెప్పారని చెబుతున్నారు. ఫెన్షన్ల పంపిణీల విషయంలో కూడా ఎంపిడివో ఈ విధంగానే వ్యవహరించారని ఆయన చెప్పారు. బిసి రుణాల లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఎంపిడివో వ్యవహారతీరు పై ఉన్నతాధికారులు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేసారు. ఎంపిడివో వ్యవహరిస్తున్న తీరు పట్ల గతంలో ప్రజాప్రతినిధులు మండల పరిషత్ ఆఫీసు ముందు ధర్నా చేసినా పరిస్దితులలో ఏమాత్రం మార్పు రాలేదని ఆయన అన్నారు. మండలంలో ఎంపిడివో బిఆర్ఎస్ పార్టీ నాయకుడులాగా కార్యకర్త లాగా వ్యవహరిస్తోన్నాడని ఆయన



ఆరోపించారు. ఎంపిడివో పై జిల్లా కలక్టర్, జెడ్పీ సిఇవోలకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఎంపిడివో పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆంధోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి, ఆరెగూడెం, కొరట్లగూడెం గ్రామాల సర్పంచ్‌లు రాయపూడి నవీన్, దొనకొండ రామకృష్ణ, బచ్చలకూరి జ్యోతి, వివిద గ్రామాల ఉపసర్పంచ్‌లు లక్కం ఏడుకొండలు, మాగం సైదులు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, మండల కాంగ్రేస్ నాయకులు జంగం లక్ష్మీనారాయణ, తోళ్ళ బుచ్చాలు, గోపి ఉపేందర్, మురళీ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, చీనా, ఖాజా, సుభాన్‌మియా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ఆర్‌సిఎం చర్చి అభివృద్ధి కోసం గాను రూ.లక్ష, తిరుమలాపురంతండా నందు క్రీసు సంఘం చర్చి అభివృద్ధి కోసం రూ.1లక్షా 50వేలు ఆయన విరాళంగా అందచేసారు. అనంతరం, నేలకొండ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరాన్ చాయ్ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు



నంబూరి సత్యనారాయణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహారావు, కొండా కనకప్రసాదు, కమదనం ప్రవీణ్, పగిడికత్తుల రాంబాబు, నల్లాని మల్లిఖార్జున్‌రావు, కైలాసపు వెంకటేశ్వర్లు, పగిడికత్తుల వెంకటేష్, సామాల కోటేశ్వరరావు, కుక్కల సామేలు, భూక్య వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టు మహసభను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

ఈ నెల 19వ తేదీ ఉదయం 11గంటలకు హైదరాబాద్‌లోని జివిఆర్ గార్డెన్స్ నందు జరుగనున్న మాదిగ జర్నలిస్టుల ఫోరం 7వ జాతీయ మహసభను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు తోళ్ళ బుచ్చాలు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో తోళ్ళ బుచ్చాలు మాట్లాడుతూ ఈ మహసభకు ముఖ్యఅతిధిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపక అధ్యక్షుడు, మహజననేత మందకృష్ణమాదిగ, విశిష్ట అతిధిగా ప్రొఫెసర్ ఖాసీం హజరౌతారని ఆయన చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ మహసభకు అధిక సంఖ్యలో మాదిగ జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం పాలేరు నియోజకవర్గం కోశాధికారి వడ్లమూడి వెంకటేశ్వర్లు, మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల కార్యదర్శి మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, జర్నలిస్టు ఫోరం నాయకులు చిర్రా ముక్కంటి, మారేపల్లి రామదాసు, కుక్కల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు సమయపాలన పాటించాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలలో పని చేసే అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది తప్పని సరిగా సమయపాలన పాటించాలని డిఐఇవో కే.రవిబాబు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని రికార్డులను ఆయన తనిఖీ చేసారు. కళాశాలలోని గ్రంధాలయాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్ధులకు సరిపడా పాఠ్యపుస్తకాలు ఉన్నాయా లేవా అని ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిఐఇవో కే.రవిబాబు మాట్లాడుతూ అడ్మిషనల్ గడువు ఈ నెల 31వ తేదీ వరకు ఉన్నందున కళాశాలలో అడ్మిషన్‌లను పెంచాలని ఆయన చెప్పారు. గైర్‌హాజర్ అయ్యే విధ్యార్ధుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్ధుల హాజరు శాతం పెంచాలని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్ధులకు క్రమశిక్షణ గురించి ఆయన భోదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రీ, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, అమోస్, సూర్యప్రకాష్, భాస్కర్, ప్రమోదీ, ఏసోబు, బాలకృష్ణ, సత్యనారాయణ, సోమేష్, రవి, శివ, గ్రంధపాలకురాలు రమాదేవి, నాగశ్రీ, భోదనేతర సిబ్బంది పాషా, వెంకటనారాయణ, లక్ష్మీ, సోందుమియా, సుదర్శన్ ు పాల్గొన్నారు.



## బహుజన పోరాటయోధుడు పాపన్నగౌడ్



*నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కాసాని నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం

నేలకొండపల్లి లోని ప్రధాన సెంటర్ నందు పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, కట్టెకోల వెంకటేశ్వర్లు, తాత హనుమంతరావు, కాసాని సత్యనారాయణ, గుండు మహేష్, కాసాని సతీష్, మేకపోతుల సురేష్, యడవల్లి హుస్సేన్, జెర్రిపోతుల అంజనీ, నాగభూషణం, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడికత్తుల ఈదయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే, గౌతమబుద్ద సొసైటీ అధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## అన్ని వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న



*ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : ఆగస్టు 18*

జమీందారుల అరాచకాలపై అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని గోల్కొండ కోటను ఆక్రమించిన ధీశాలి, అన్ని వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం సొసైటీ ప్రెసిడెంట్ బొల్లగాని సత్యనారాయణ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం పంచాయతీలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద 373 జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణిచి వేతల నుంచి విముక్తి పొందాలంటే దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చుని నిరూపించిన మహానపీయుడని కొనియాడారు. 33 కోటలను జయించిన వీరుడు అయినప్పటికీ ఏ నాడు రాజభోగాలను అనుభవించలేదన్నారు. అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించి భారత దేశపేరును నలుదిశల వ్యాప్తి చేసిన సర్వాయి పాపన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దొంతగాని రాజాగౌడ్, నాతి ఉపేందర్, కాసాని రమేష్, మండవ చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదవిరెడ్డికి అపూర్వ స్వాగతం



*తిరుమలాయపాలెం, ఆగస్టు 18, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ మెనిఫెస్టో ప్రచారంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో ఎన్నో గ్రామలను తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేలా అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టకాలంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డికి హైదర్ సాయిపేట గ్రామ ప్రజలు శుక్రవారం సాయంత్రం అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన ఏఐసీసీ అద్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర యువత ఆత్మ బలిదానాలను చూసి చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కుటుంబ పాలన చేస్తున్నాడని రూ. లక్షల, కోట్లు ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఖమ్మం ఎంపీ రేణుకాచౌదరిల ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి కార్యకర్త సైనికులు లాగా పనిచేసి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె ఖాదర్, యువజన కాంగ్రెస్ నాయకుడు చిరంజీవి, శంకర్‌నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, ఖాదర్, నిజాం, సురిగి రాములు, తాళ్ళపల్లి కృష్ణయ్య, రేకా ముత్తయ్య, వాక్కుడోతు హుస్సేన్ ఇతర మండల నాయకులు వందలాది మంది గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



భద్రాచలం, ప్రభాతవార్త :
2023 -2024 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) మిగిలిన కొన్ని సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.
కావున ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల 10వ తరగతి 2022 -2023 విద్యా సంవత్సరం పూర్తి అయిన అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ నెల 21వ తేదీ సోమవారం నాడు బాలబాలికలకు ఉదయం 9 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ వైటీసీ, ఇల్లందు వద్ద స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని, ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఇతర సమాఅారం కొరకు అరుణకుమారి ప్రిన్సిపల్ 965 2949 784, బీ.హరికృష్ణ ప్రిన్సిపల్ 94930 11 065, వి.అనసూర్య వైటీసీ ఇంచార్జ్ 8106 141 505 ఫోన్ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ డేవిడ్ రాజ్ తెలిపారు.



## కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





## పీ.వీ.కుటుంబాన్ని పరామర్శించిన సీపీయం కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్

భద్రాచలం, ప్రభాతవార్త :
ఇటీవల గుండెపోటుతో మరణించిన సీపీయం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నవ తెలంగాణ మాజీ సీజీఎం కామ్రేడ్ పీ.వీ.శ్రీనివాస్ కుటుంబాన్ని సీపీయం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్ పరామర్శించారు. పీ.వీ.శ్రీనివాస్ ఉద్యమ ప్రస్థానం భద్రాచలంలో ప్రారంభమై అంచెలంచెలుగా ఎదిగారని పార్టీ రాష్ట్ర కేంద్రం అవసరాల నిమిత్తం రాష్ట్ర కేంద్రానికి వచ్చే పనిచేశారని అన్నారు. కామ్రేడ్ పీ.వీ. విద్యార్థి, యువజన ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. ముందుగా కామ్రేడ్ పి.వీ.చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీ.వెంకట్‌తో పాటు ఎస్వీ రాఘవులు, యూటీఎఫ్ నాయకులు రాజు, విజయ్, తావూరియా, సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలంను జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని బీ.సులోచనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యేక సమావేశంలో కళాశాలకు రెగ్యులర్‌గా రావాలని ప్రశ్నలను బట్టి పట్టకుండా విశ్లేషణాత్మకంగా చదవాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ నెల 31 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అవుటకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో అత్యధిక అడ్మిషన్‌లు అయ్యినందుకు అధ్యాపకులను అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన డీఐఈఓ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా డిఐఈఓ బి.సులోచన రాణి శుక్రవారం ఆకస్మికంగా కళాశాలను సందర్శించారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించిన రిపోర్టును కళాశాల ప్రిన్సిపాల్ జి.చీన్యాను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం సంబంధించిన విద్యార్థులు అటెండెన్స్, ఉపాధ్యాయుల అటెండెన్స్,టీచింగ్ డైరీ, కేర్ టేకర్ షీట్స్, ప్రోగెస్ కార్డ్స్, యాన్యువల్ ప్లాన్, సిలబస్ ఎంతవరకు పూర్తైందనేది పలు అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సంభాషించి ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకున్నారు. తెలుసుకొని ఉపాధ్యాయుల బోధనపై సంతృప్తి వ్యక్తపరిచారు. మొదటి యూనిట్ టెస్ట్‌లో వచ్చిన మార్కులును విద్యార్థులను అడిగి తెలుసుకుని ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ర్యాంకులు సాధించవచ్చు అని విద్యార్థులకు పలు



సూచనలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కళాశాలలో అడ్మిషన్స్ పెంచాలని, స్టడీ హావర్స్ కండక్ట్ చేయాలని, యూనిట్ టెస్ట్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎంసెట్ నీట్ తరగతులను బోధించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంఓ సిహెచ్. నాగేశ్వరరావు, సీనియర్ అధ్యాపకులు, ఎన్ఎస్ కుమార్, పీవీవీ ఎస్ ఎన్ మూర్తి, కొండ ముకుంద, నరేష్, సాహితీ, జరీనా, భాను, రేష్మ, శ్రీలత, దీపిక, లక్ష్మి, ఎన్ఎస్‌పిఓజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**-రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి**
**-తక్షణమే యావత్ గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలి**
**-సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ డిమాండ్**

సారపాక ప్రభాతవార్త:
హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ చౌరస్తాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యావత్ గిరిజన మనోభావాలను జాతి దెబ్బతినే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్టీ వర్గీకరణ చేస్తామని చెప్పిన టిపిసిసి అధ్యక్షుడు ఎంపి రేవంత్‌రెడ్డి మాట్లాడిన తన వ్యాఖ్యలను గిరిజన జాతి పక్షాన సేవాలాల్ సేనగా తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ తెలిపారు. అదేవిధంగా రేవంత్ తాను మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని, రెండు రోజుల్లోగా గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో భవిష్యత్తు



కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలో ఉన్న పార్టీ కార్యాలయాలు, గాంధీభవన్‌ను, రేవంత్‌రెడ్డి ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అందులో భాగంగానే శుక్రవారం ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎల్బీ నగర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇలాంటి కులాల, జాతుల, తెగల మధ్యన చిచ్చు రేపే వ్యాఖ్యలు చేసే వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిపైన వెంటనే కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని రాంబాబు నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేక్యా నాయక్, పరశురామ్ నాయక్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ చందర్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శివ నాయక్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు (మహిళా విభాగం) అజ్మీర విజయలక్ష్మి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మోహన్‌నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇల్లందు, ఇల్లందు టౌన్,
పాల్వంచ రూరల్,
భద్రాచలం టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం బ్యూరో ఇన్‌చార్జ్
సెల్: 8008003364
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా